హైందవ ధర్మవీరులు

స్థాపితము. బహుధాన్య

035,3x1,1
NA

166
B

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేశోద్ధారక గ్రంథమాల.

ప్రథమగ్రంథము.

వెల. సభ్యులకు - ४ అణాలు.
ఇతరులకు - ౬ అణాలు

035,3x1,1 5464
NA
Suravaramu Pratap
Reddy garu.
Haindava tarapoli

గ్రంథనాలు.

...లనము.

...నములు.

...కు విజ్ఞానశాస్త్రము.

...ల్ పాషా.

...ము.

...గ్రాష్ట్ర శాల

...బాదు.

...-8-...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035,3xe1,1
NA

5464

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

035,3x1,1
NA

JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ....5464........

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

...వీనదంతములు-
...జీవితాంతర గ్యారంటీ

అమెరికన్ దంతములు సరసమైనధరలకు జీవితాంతర
...్యారంటీతో సిద్ధము చేసియివ్వబడును. మరియు పండ్లనొప్పులు
...చ్చులు, నోటిదుర్గంధము బాధ్యతతో నివారింపబడును.

కలరా?

...తిజెందకుడు తొందరపడకు

విక్టర్ డ్రాప్స్ను సేవింపుడు.

యీఒక్కఔషధము (గహిణి, అతిసారము, కలరా
...గత్త్ర) రక్తవిరేచనములు, కడుపుబ్బరములు, అజీర్ణము,
...వాంతి, భేదులు మొదలగు వాటికిఉత్తమమైనది. అనేకులుతమ
అనుభవముతో యోగ్యతాపత్రములు నొసగియున్నారు. డా
...క్టరుల్లు పొగడియున్నారు. వృద్ధులకు, యువకులకు, బాలబా
...ికలకు యోగ్యమైనది.

విక్టర్ అందుకో,

సుల్తాన్ బజారు (క్లాక్ టవర్)
హైద్రాబాదుదక్కన్,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

The Book Emporium

ABID ROAD, HYDERABAD - DN.

The cheapest and most reliable house for

BOOKS AND STATIONERY.

Fair Business with Minimum profits

We stock a variety of books of all ages and tastes in all subjects and languages.

We can supply note books, exercise & copy books pencils, fountainpens, instrumentboxes, and other students requirements of all qualities at modest prices We offer facility to our customers in the interior districts.

R. V. RAGHAVACHARY

Proprietor

కొండా వీరయ్య

ప్రింటర్, బుక్ సెల్లర్, పబ్లిషర్,

మహాకాళివీధి, సికింద్రాబాదు.

మావద్ద స్కూలు పుస్తకములు, మతగ్రంథములు, నాటకములు, నవలలు, చరిత్రలు, తదితరఅన్ని విధములైన గ్రంథములు దొరుకును. అచ్చుపనులు చాలానేర్పుతో చేయబడును.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హిందువుల పండుగలు

గ్రంథకర్త:—సురవరము ప్రతాపరెడ్డిగారు.

ముఖ్యముగా ఆంధ్రులకు అవసరమైన గ్రంథము. ఇందు ౫౦ పండుగలు ౩౧౦ల పుటలలో సచిత్రముగా, విపులముగా వర్ణించబడినవి. ఇట్టి గ్రంథము ఆంధ్రదేశములోనే కాదు భారతదేశములో కూడా ఇదవరకెవరును, ఎప్పుడును వ్రాసియుండలేదు. యీ గ్రంథముయొక్క ఘనతను చాటుటకంటె రెండవ ప్రచురణమనిన మీకే తెలియగలదు.

వెల ౧—౦—౦

గోలకొండ పత్రికా కార్యాలయము

హైదరాబాదు- దక్కన్.

గోలకొండ కవులసంచిక.

సంపాదకుడు. సురవరము ప్రతాపరెడ్డిగారు,

తెలంగాణా ౩౫౪ కవులచే అలంకరింపబడిన ౪౫౦ పుటల గ్రంథము.

గోలకొండ చందాదారులకు ... ౧-౦-౦

ఇతరులకు ౨-౦-౦

ప్రకాశకులు

గోలకొండ పత్రికాకార్యాలయము

త్రూపుబజారు, హైద్రాబాదు; దక్కన్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సేవింగ్స్ బ్యాంక్?

మిమ్ముల కాపాడును. మీ అవసరములను నెరవేర్చును. మీకు తోడునీడగా నుండును. డబ్బు మిగుల్చును. వడ్డి చెల్లించును. దీనిలో నే మనుష్యునికి కావలసిన సౌకర్యాలన్ని యిమిడియున్నవి కాబట్టి. పై సౌకర్యములు పొందవలయును. వెంటనే ఓరియంటల్ కమర్షియల్ బ్యాంకులో ఖాతేదారునిగా చేరి, నూటికినాలుగు రూపాయిలు వడ్డి పొందండి. రోజుఒకపర్యాయము చెక్కుద్వారా డబ్బు తీసుకొనవచ్చును.

ఓరియంటల్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.

		టెలిఫోన్
టెలిగ్రాం "కార్యిక్"	మద్రాసు.	
	ఆబిడ్ రోడ్, హైదారాబాదు	701
	పత్తర్ ఘట్టి ...	749
	రాజమండ్రి...	...

నిజాంరాష్ట్రపరిపాలనము.

గ్రంథకర్త:—సు॥ ప్రతాపరెడ్డిగారు.

నిజాంరాష్ట్రపు పుట్టు పూర్వోత్తరములనుండి నేటివరకును పరిపాలనావిషయములను విపులముగా వర్ణించబడియున్న గ్రంథము.

చందాదారులకు ... 0-8-0

ఇతరులకు 0-12-0

గోలకొండ పత్రికా కార్యాలయము. హైదరాబాదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ్రంథకర్త

శ్రీయుతులు సురవరము ప్రతాపరెడ్డిగారు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రకాశకుడు



వట్టికోట ఆళ్వారుస్వామి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనవి.

నేనుకొన్నాళ్లనుండి నొకగ్రంథమాలను స్థాపించి అఖిలాంధ్రుల ముఖ్యముగా తెలంగానావాసుల సేవజేయ కుతూహలముతో నుంటిని. కాని వార్తాపత్రికలనే నిరాటంకముగా చదువుటకుస్వాతంత్రము, విజ్ఞానములేని ఈ తెలంగానావాసులవలననాకోరిక నెరవేరదేమో యను నిరాశచే వెనుకముందు లాడితిని. ఇంతలో తెలంగానా వాసులసంస్కృతిని కాపాడుటకును, విజ్ఞానవికాసమును పెంపొందించుటకునుకంకణముధరించి, విజయవంతముగాతనకర్తవ్యనిర్వహణమునకు బూనుకొని నిజాంరాష్ట్రాంధ్ర మహాసభకు తోడుగా అభివృద్ధిపక్షముస్థాపింపబడుటచే వెనుకముందులుచూచుటనవసరమనితలచిముందు కేనడువ సాహసించి సుప్రసిద్ధులయిన సురవరము ప్రతాపరెడ్డి, బి.ఏ., బి.ఎల్. గారిచే విరచితమయిన "హైందవ ధర్మవీరులు" అను నీ గ్రంథమును మాగ్రంథమాల ప్రథమపుష్పముగా ప్రకటింపగలిగి నందులకు మిగులసంతోషించుచున్నాను.

పై అభిప్రాయ కారణముగనే గ్రంథమూల్యములో అభివృద్ధిపక్షసభ్యులయెడ పక్షపాతము పూనితిని. శ్రీ గ్రంథకర్తగారు ఇదివరలో రచించిన గ్రంథములన్నియు "గోలకొండ" పత్రిక చందాదారులకు ప్రత్యేక వెలతో అందజేయబడుచుండుటచే అట్టి పద్ధతినే నేను అవలంబించుట న్యాయమనిపించినది. శ్రీగ్రంథకర్తగారి దయకారణముగ నేనీగ్రంథము మూల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మున తమకు సేవజేయ గలిగినందుకు గర్వించుచు, గ్రంథకర్త గారికి కృతజ్ఞత లందచేయుచున్నాను.

శ్రీయుత మల్లంపల్లి సోమశేఖర శర్మగారు నాకు చిర పరిచితులుగాకున్నను నేను లేఖద్వారా విన్నవించుకొనినంతనే తమ అమూల్యాభిప్రాయ సమన్వితమగు ఉపోద్ఘాతమును వ్రాసి యిచ్చినందుకు హృదయపూర్వక వందనము లర్పించుచున్నాను. నాకు యీ విషయములో ప్రోత్సాహమిచ్చుటయే గాక సహాయపడిన నామిత్రులకు నా వందనములు. సోమనాద్రి పటము బ్లాకును ఇచ్చి సాయపడిన శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రి గారికి నాకృతజ్ఞతలు. నా యీ ప్రథమ ప్రయత్నముపై తమ ఆదారాభిమానముల జూపి యిట్లే రాబోవుగ్రంథముల నెడకూడ జూపగలందుకు ప్రార్థించుచున్నాను.

సికింద్రాబాదు.
౨౫౪౪
ఇమాంబావివీధి

వట్టికోట ఆళ్వారుస్వామి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయసూచిక

౧.	ధర్మపాలి	౧ — ౩
౨.	గోరా	౪ — ౬
౩.	అమర సింహరాథోడ్	౭ — ౧౦
౪.	భల్లూసింగ్	౧౧ — ౧౪
౫.	ఇందుమతి	౧౫ — ౧౮
౬.	సావిత్రీబాయి	౧౯ — ౨౦
౭.	బాజీ దేశపాండ్యా	౨౧ — ౨౫
౮.	తానాజీమాలుసురే	౨౬ — ౩౩
౯.	అబ్దుల్ రజాఖ్	౩౪ — ౩౭
౧౦.	అభయచంద్ - నిర్భయచంద్	౩౮ — ౪౧
౧౧.	గురుగోవింద్	౪౨ — ౪౭
౧౨.	బలభద్రుడు	౪౮ — ౫౨
౧౩.	సోమనాద్రి	౫౩ — ౬౪

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిచయ వాక్యములు

"థర్మాపోలి" యుద్ధము ప్రాచీన గ్రీసు దేశచరిత్రలో చాల ప్రసిద్ధమయినది. గ్రీసు దేశములోని "థర్మాపోలి" కనుమయొద్ద కొద్దిమంది యోధవరేణ్యులతో "లియోనిదాస్" అనునతడు వేలకొలది సైన్యముతో తనదేశముపై దండెత్తి వచ్చుచుండిన "జర్జిస్" అనురాజు విజయమార్గమును— తమకుమృత్యువుతప్ప దని యెరిగియుండియు— తెంపరితనముతో అరికట్టి అనన్యసామాన్యమైన విక్రమకౌశలమును-కొద్దికాలమే అయినను జూపి-నిరోధించినాడు. అతనిసాహసనిరోధము ఎల్లరికినిఅక్కజముగొలిపినది. నాటినుండి "థర్మాపోలి" సమరము ఇతిహాసప్రసిద్ధమయినది. దానికి సాధర్మ్యముగల విషమసమర సంఘటనములను దెలుపుటకు "థర్మాపోలి" ఒకనానుడిఅయినది. "థర్మాపోలి" అన్నంతనే విషమపరిస్థితి, సాహసము, ధైర్యము, పరాక్రమము— ఇవియన్నియు స్ఫురణకు వచ్చుచుండును.

పైనిచెప్పినటువంటి "థర్మాపోలీ"ల కోసము యూరోపీయచరిత్రలో పనిపట్టి వెదుకవలెనుగాని మనహిందూదేశచరిత్రను తిరుగవేసినచో ప్రతిపుటలోను అట్టివికనబడగలవు. హిందూదేశము అటువంటి "జర్జిసు"లను ఎందరిని ఎన్నితడవలు ఎదిరించినదో లెక్కలేదు. ఒకవిధముగా విదేశీయ, విజాతీయ ప్రతిఘటనమే హిందూదేశము ధర్మమయినది. హిందూదేశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చరిత్రమంతయు విదేశీయులను, విజాతీయులను, విమతస్థులను, సామ్రాజ్య నిర్మాణాసక్తులను ఎదుర్కొనిన చరిత్రమే ప్రతిఘటించిన చరిత్రమేకాని వేరొండు కాదు. పడమట అటు అఫ్గానిస్తానమునుండి తూర్పున బంగాళమువరకును, ఇటు ఉత్తరమున కాశ్మీరనేపాళములనుండి దక్షిణమున తమిళ మలయాళ దేశములవరకును ప్రతిశతాబ్దియందును ఈ ప్రతిఘటనము సాగుచునేయుండెను. హిందువులు నిర్వీర్యులును, తేజోవిహీనులును కారు; గనుకనే ఏవిజాతీయులకును, ఏవిదేశీయులకును ఈదేశము అంతసులభముగా మాత్రము లొంగినదికాదు. విదేశీయులు దీనిని జయించిరనుటకంటె దేశీయులే తమలో దాము కక్షలను, అసూయాద్వేషములను పెంచుకొని, పోరాడికొని, కపటవృత్తినవలంబించి, ఒకరికొకరు ద్రోహముతలంచి పరులవశముచేసిరనుట ఎక్కువ చారిత్రిక సత్యము. నాలుగు వందల యేండ్లు తమపట్టిన పట్టు విడువకుండ ప్రయత్నించిన పిదపగాని ఉత్తర హిందుస్థానము మహమ్మదీయులకు వశము కాలేదు; అటుతరువాత మరి రెండువందల సంవత్సరములకుగాని దక్షిణాపథము వారికి పూర్తిగా చేపడలేదు. అంతకుపూర్వము వచ్చిన హూణులు మొదలయిన వారివిషయమునను ఇంతే— ఇట్లే జరిగినది. భారతీయ శౌర్యము కణకణలాడు చింతనిప్పువంటిది. క్రీస్తు పూర్వము, మౌర్యుల కాలమునాటి హిందూధనుర్ధరుల లక్ష్య శౌర్యపరాక్రమములను గురించి ఏరియన్ మొదలయిన విదేశీయ చరిత్రకారులు వ్రాసిన వృత్తాంతములే యున్నవి. ఆలీఢ పాదుడై ధనువు నెక్కుపెట్టి, నారిసారించి, అమ్ముతొడిగిన హిందూధనుర్ధరుని ధాటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాగి నిలవగలవారు లేరని విదేశీయులే వచించి యున్నారు. అటువంటి పరాక్రమ మీభారతభూమిని మొక్కవోవలేదు. శాంతిసమయములందది నుస్థిరమ్మై నట్లున్నను సంఘర్షణ సమయములయందెల్ల, అదిరాజ్యప్రజ్వారిల్లి పగతురకు వెరపు గొలుపుచునేయున్నది. ఈ రత్నగర్భపై దాడివెడలివచ్చి, తమ మతమునుకాని, రాజ్యమునుకాని, వ్యాపింప జేయదలచిన విదేశములవారును, విజాతులవారును— అందరు నీ భారతీయ పరాక్రమమును చవి చూచియేయున్నారు. గాంధారము, పాంచాలము, రాజపుత్రస్థానము— ఇంతెందుకు, హిందూదేశము నందలి ప్రతిరాష్ట్రమును తనయందలి అడుగడుగునేలను శాశ్వతమైన, దిగంత విశ్రాంతమైన కీర్తిని. చరిత్రను నిర్మించుకొన్నమీదట కాని విదేశీయుల, విజాతీయుల వశముకావించి యుండలేదు. పంజాబువెల్లుడు; రాజ పుత్రస్థానము వెల్లుడు; మహారాష్ట్రమునకు వెల్లుడు —మరియేప్రాంతమునకు గాని వెల్లుడు. చెవులున్నవారు ఒడలు పులకరింపజేయు ఈ వీరగాథలను వినగలరు.

అయితే, ఒకకార్యముయొక్క బాగోగులనుగాని, ఉపయోగా నుపయోగములనుగాని ధర్మదృష్టితో జూచి, ధర్మము కొలబద్దతో కొలుచుట మనప్రాచీన భారతీయుల స్వభావమగుటచేతను, మోక్షసాధనములు కానివెల్లనిరాదరణముపాలవుటచేతను చాలవరకు మనప్రాచీనేతిహాసము ఉపేక్షపాలయి, సారస్వతమున స్థానము గడించుకొన జాలకపోయినది. వాఙ్మయనేతల ధర్మదృష్టి కాగినచరితములు మాత్రము సారస్వత లోకమున జీవముపోసికొని వర్ధిలుచున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అయినను, సామాన్యజనుల హృదయములను గరగించి, వారిని రంజింపజేయుచు వచ్చిన వీరగాథలు పదములుగాను, పాటలుగాను నేటికిని అధమము పల్లెసీమల యందైనను ప్రచారమున నున్నవి. ఇప్పటికిని ఆజానపదులు ఆవీరగాథలను ఆడి, పాడి, విని అలౌకికమును, స్వచ్ఛమును అయిన ఆనందమును పొందుచునే యున్నారు. వారికి తెలిసిన గాథలుకూడ చదువుకొన్నామనుకొను మనకు తెలియవు. మనచరిత్రము, మనశౌర్యము, మనప్రతిభ మనకే తెలియని వైనవి. నూటయేబది, రెండువందల యేండ్లుగ మనల నావరించిన పాశ్చాత్యనాగరికతా వ్యామోహాము వలన "మనది" అన్నదియెల్ల మన రుచికి వెగటయినది; మన దృష్టికి కంటకమయినది. ఆకారణమున అదివరకే పండితుల దృష్టి కాగని యీవీగగాథలు జనసామాన్యమునకుగూడ కటువయినవి. కాని ఇటీవల రెండు మూడు దశాబ్దులనుండి మనదేశమున విజృంభించుచున్న జాతీయాభిమానమువలన మరల మనదృష్టి పడుమటినుంచి తూర్పునకు అన్యమునుండి స్వీయమునకు మరలుచున్నది. మనకీర్తి ప్రశస్తులను వెల్లడించు మనవెనుకటి శౌర్యగాథలును, వీరచరితములును బయలుపడుచున్నవి. అంతేకాదు, అవిదేశీయుల దృష్టిని బహువిధముల ఆకర్షించుచున్నవి. వానిప్రభావముననే నీరసించిపోయిన మనజాతికొకవిధమయిన యుత్సాహాము, అభిమానమును, కార్యాభిరతియు, పురోభివృద్ధినందుత్తమపదము నందవలెనను పూన్కియు గలుగుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హిందూదేశమునకు సంబంధించిన ఇట్టి వీరగాథలే ఈ "హైందవధర్మవీరు"లను చిన్ని గ్రంథమున అభివర్ణితములయి నవి. దీనిని రచియించిన శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు ఆంధ్రపాఠక లోకమునకు సుపరిచితులు. వీరు తెలంగాణము నకు చేయుచున్న సేవ అమూల్యమయినది; అపరిమితమయి నది. వీరు రచించిన గ్రంథములు — నాటకములు మొదలయి నవి—అనేకములు కలవు. వీరు ఈ "హైందవ ధర్మవీరు" లను రచియించి ఆంధ్రపాఠక లోకమునకు నూతనముగ ఒక చక్కని సారస్వత భూషణమును సమర్పించినారు. ఇది బాల బాలికలకుకూడ సులువుగా బోధపడునట్లు సులభశైలిలో తేట తెలుగున వ్రాయబడినది. విషయమునకై పెద్దలయినవారు కూడ తప్పక చదివి ఆనందించవలసిన గ్రంథము. దీని నొక మారు చేతబట్టుచో ముగించువరకు విడువ బుద్ధిపుట్టదు; అంతటి హృదయాకర్షకముగా నున్నది.

ఈపుస్తకము కానైతే చిన్నదే కాని అంతా నుసిబారని కణకణలాడు నిప్పుకణమే. ఇందభివర్ణితములైనవన్నియు రక్తము నుడుకెత్తించు వీరకథానకములు! ఏవిషయమునను ఒకదానికొకటి తీసిపోనివి; హిందూదేశమునందలి వివిధప్రాంతముల చరిత్రలనుండి సంగ్రహింపబడినవి. హిందూదేశ చరిత్రము ఎంతటి మతసాంఘికపరిణామప్రధానమయినదో అంతటి వీరగాథాపరిపుష్టమయినది కూడను. రాజపుత్రస్థాన చరితము దివ్యమయిన ఒక వీరగీతము. సిక్కులు మాత్రము సామాన్యులా? వారి యితిహాసము రసోదంచితమయిన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఒక కావ్యఖండము. ఛత్రపతి శివాజీమహారాజు శిక్షణము మహారాష్ట్రములోనరించిన సాహసకార్యములు నిన్నగాక మొన టివి. ఇంకను జాతిసంస్మృతి పథమునుండి జారిపోలేదు. ఇట్టి వారి చరిత్రలనుండి రసగుళికలనేరి శ్రీ ప్రతాపరెడ్డిగారు ఆంధ్రు లకు సమర్పించి ధన్యులయినారు. వీనిలో ముఖ్యముగా సోమ నాద్రిగాథ ఆంధ్రులకు ముదావహమయినది. ఎందరికి తెలి యును ఈ వీరగాథ? తెలుగువారి వీరగాథ లిట్టివి కాలము నిక మడతలలో ఎన్ని మణిగి, మటుమాయమయి పోయినవో కదా!

ఇంకను ఇట్టి గ్రంథములను రచియించి శ్రీప్రతాపరెడ్డి గారు ఆంధ్రుల దేశాభిమాన, ఆత్మగౌరవములను ఉద్దీపింప జేయవలెనని కోరుచున్నాను.

ఇట్టి గ్రంథములను పాఠశాలలలో బాల, బాలికలకు పఠనీయములుగా నిర్ణయించుట చాల ఆవశ్యకము.

మల్లంపల్లి సోమశేఖరశర్మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హైందవ ధర్మపోలిలు.

ధర్మపోలి (Tharmapole.)

ధర్మపోలి యుద్ధమును, ఆ యుద్ధములో తన ౩౦౦ సహచరులతో బలియైనట్టి లియొనిదాసును (Leonidas) పాశ్చాత్య దేశములం దెల్లడలను విద్యావంతులలో నెరుగనివారు లేరనవచ్చును. లియొనిదాసును, అతని ౩౦౦ అనుచరులును దేశ సంరక్షణార్థమై ఆత్మ బలిదానము (Self sacrifice) చేసినం దున ఆదర్శపురుషులై పోయిరి. ధర్మపోలివంటి యుద్ధము లెందైన జరిగిన ధర్మపోలియె నుపమానముగా గ్రహింపబడు చుండును. ఈ యుద్ధ విశేషములను కొన్ని మాటలలో తెలుపుదును.

యూరోపుఖండములోని గ్రీసుదేశము బహుపురాతన కాలములో మంచి నాగరికత పొందినదేశముగా ప్రసిద్ధినొంది నట్టిది. ఆ దేశములో స్పార్టా, ఏథెన్సు నగరములు సుప్రసిద్ధ ములు. ఏషియాఖండముయొక్క పశ్చిమభాగమందు గ్రీసుదేశ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మునకు సమీపమున నుండునది పర్షియా (పార్సీల) . దేశము ఈ పర్షియా దేశముకూడ ప్రాచీనకాలములో గొప్పనాగరిక సామ్రాజ్యమని ప్రసిద్ధిగాంచియుండెను. ఈదేశపు చక్రవర్తులు హిందూస్థానపుటెల్లలవరకు రాజ్యములగెలిచి మహాసామ్రాజ్యమును స్థాపించియుండిరి. క్రీస్తునకు పూర్వము ౪౮౦ వ సంవత్సరప్రాంతములందు అనగా నేటికి ౨౪౧౭ ఏండ్లకుమునుపు పర్షియా దేశమును జర్జీస్ (Xerxes) అను చక్రవర్తి పరిపాలన చేయుచుండెను. అతడు సామ్రాజ్యకాంక్షచే ప్రబలసైన్యముతో గ్రీసుపై దండెత్తిపోయెను. గ్రీసుదేశమున కుత్తరభాగమందుండు థెసలీపై మొదట దండెత్తెను. అతని నెదుర్కొనుటకు గ్రీకులు ౧౦౦౦౦ సైన్యము మాత్రమే సమకూర్చుకొనగల్గిరి. ఆసందర్భములో జర్జీస్ సైన్యము దక్షిణమునకు రాకుండ నరికట్టుటకై కొన్నివేల సేనసిచ్చి "లియొనిదాస్" అను సేనానినిపంపిరి. పారసీకుల సైన్యసముదాయమునుజూచి భీతులై చాలమంది భటులు వెనుకకు మరలిపోయిరి. కాని లియొనిదాసు తన ౩౦౦ మందితో థర్మాపోలికొండ కనుమవద్ద నిలిచి కొన్ని గంటలవరకు ఆ యిరుకు కనుమలో వేనవేల శత్రుసైన్యమును నాపియుంచెను. కాని ఆ పోరులో అందరును మరణించిరి. లియొనిదాసుయొక్కయు, అతని ౩౦౦ మంది యనుచరులయొక్కయు బలిదానము అజరామరమైపోయెను. థర్మాపోలియను చిన్నకనుమ చారిత్రిక ప్రసిద్ధిగనెను.

హిందూస్థానములో ఇట్టి థర్మాపోలీ యుద్ధములు ఒకటి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రెండుకాదు, వందలకొలదిగా జరిగినవి. కాని పాశ్చాత్యప్రపంచమున కొక్కటి కూడ స్మృతిపదమందులేదు. భారతీయులలోనే చాలమందికి తమ వీరాగ్రగణ్యుల చరిత్రలుకాని, తుదకు వారిపేరులుగాని తెలియనే తెలియనప్పుడు దేశాంతరముల వారి కెవ్వరు తెలుపబోదురు?

ఇందు వరుసగా కొన్ని (మాత్రమే) హైదవ ధర్మపోలీలను పాఠకుల జ్ఞాపకార్థముగను, భారతీయుల యాదర్శార్థముగను సంక్షిప్తముగా వ్రాయుచున్నాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోరా

ఇంచుమించు ౬౫౦ సంవత్సరముల క్రిందట చిత్తోడ్ ముట్టడినిగురించిన చరిత్ర ఇప్పుడు చాలమందికి తెలియును. చిత్తోడ్ రాజగు భీమసింగు భార్య పద్మినీదేవి అపురూప సౌందర్యవతి. ఈవార్త వినినప్పటినుండి ఢిల్లీ రాజగు అల్లావుద్దీనుకు తహతహమెండైనది. ఈ విపరీతకాముకుడు చిత్తోడును ముట్టడించెను. చాలకాలమైనను కోట తన వశముకాకపోయెను. పద్మినీదేవిని చూచియైన పోదుననెను. తుదకు ఆమెప్రతిబింబము నద్దములోనైనను చూపరా? అనెను. అతనిప్రయత్నముపై రాజపుత్రులు సమ్మతించిరి. రాజపుత్ర జాతీయధర్మముల నెఱిగిన జాణ కాన అల్లావుద్దీన్ ఏకాకిగ నగరము ప్రవేశించెను. పద్మినీ ప్రతిబింబమును రెప్పవాల్పక చూచెను. "నేను మిమ్ముల నెట్లునమ్మివచ్చితినో మీరున అట్లే నన్నునమ్మరా? నాఆతిథ్యము స్వీకరింపరా". అని భీమసింగును చేతులుపట్టి ప్రార్థించెను. భీమసింగు అంగీకరించెను. అల్లావుద్దీన్ భీమసింగుతో తన శిబిరము చేరినవెంటనే అతనిని బంధించి, "నీపద్మినిని నాకు నికా కట్టించుము. లేకున్న నీతలను కోటపై వ్రేలాడగట్టింతును". అని గర్జించి తర్జించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మోసము! కపటము! ద్రోహము!! రాజపుత్రులు వీరావేశము పొందిరి. ప్రతియుక్తి చేసిరి. పద్మినీదేవి తనచెలికత్తెలతో వచ్చుచున్నదని వార్త పంపిరి. అల్లావుద్దీన్ పెండ్లికొడుకై పెండ్లికూతురుకొరకు ప్రతినిమిషము నిరీక్షించుచుండెను కొంతకాలములోనే గడీనుండి కొన్ని పల్లకీలు బురఖాలతో బయలుదేరి మొగల్ శిబిరములచేరెను.

త్రుటికాలములో పల్లకీ బోయీలందరును సిపాయీలైరి. పల్లకీలలోని చెలికత్తెలు అందరును రాజపుత్రవీరులైరి. ఈకొద్దిమంది "గోరా" నాయకత్వమునను, అతనిఅన్నకొడుకును, ౧౨ ఏండ్లబాలుడనగు "బాదల్" ఉపనాయకత్వమునను అదరిపడి దద్దరిల్లి రిచ్చచూపులతో చూచుచున్న మొగలు సేనలపైబడిరి. కొందరు భీమసేనుని విడిపించి నగరమున కంపిరి. పోరు ఘోరమయ్యెను. ఏ రెండువందల రాజపుత్రులు వేనవేలు మొగల్ సైన్యముతో డీకొనుచున్నారు. భీమసింగును తప్పించుకొనిపోనీయగూడదని మొగలులుపట్టుదల. అతని నగరుచేర్చుట రాజపుత్రులదీక్ష. ఒక్కొక్క రాజపుత్రుడు కత్తిని ప్రచండవేగముతో త్రిప్పుచు శత్రుమూకల జొన్నకంకుల నరికినట్లు నరికి కుప్పలు వేయుచున్నాడు. కాని ఎంతకాలము? ఇంచుమించు అందరును రణభూమిపైబడిరి. భీమసింగు తప్పించుకొనిపోయెను. అల్లావుద్దీన్‌కు పద్మిని దొరకకపోయెను. పిడికెడుమందియే భయంకర కోలాహలము చేసిపోయిరి. "బాదల్" బాలుడు అభినవాభిమన్యుడు. ప్రతిపక్షభయంకరముగా పోరుచు పలుగాయములచే మూర్ఛావస్థలో చిత్తోడును జేరుకొని తన పినతల్లి—గోరాపేరుని యర్ధాంగి--

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యెదుటనిలిచెను. ఆ వీరనారికి యదార్థము స్ఫురించెను. త
నా థుడు రాలేదు; ఆతడు తప్పక పోలికలినికి ఆహుతియవె
నని గ్రహించెను. బేలమైనాపోవలేదు. ఒక కన్నీటిచుక్క
కూడ రాల్పలేదు. విషాద మందహాసముచేయుచు, "బిడ్డ
బాదల్! మీచిన్నాయనగారు యుద్ధమెట్లుచేసిరి. నాల్గుమా
లలో చెప్పి నాకు సంతృప్తి కలిగించుము. వారిని కలుసుకొ
టలో నేనాలస్యము చేయరాదుకదా! తెలుపుము, త్వరగ
తెలుపుము". అని ప్రశ్నించెను.

బాదల్ ఇట్లు పలికెను.

"అమ్మా! ఎన్నడునులేని అనుమానము నీకీనాడు క
గునా? మాపినతండ్రి కేవలము వీరుడేకాడు. వీరాతివీరు
ఆతడొక్కడే నూటిమందికిపైగా అవలీలగా హతమొనర్చెన
అతనిచుట్టే యుద్ధరంగముండెను. మంచి మంచి సర్దారుల
సుల్తానుబంధువులు అతనిని చుట్టియుండిరి. అందరిని హతమ
ర్చుచు శరీరమంతయు గాయములతోనిండి అవయవము
ఛేదింపబడుచుండినను తుదివరకుపోరి ఒక అగ్గర సర్దారుని త
నెగురమీటి, వాని మొండెమును తలగడగా, ఇతరవీరుల త
పడకగాచేసికొని దీర్ఘనిద్రనుపొందెను" "ధన్యాసి! ధన్యాసి
నాథా! ఇంకేమియు ఆలస్యము చేయను. నాయానందమున
మేరయే లేదు! నాయనా! బాదల్ మీపినతండ్రివలెనే నీవు
మహావీరుడవై, చిరాయుష్మంతుడవై దేశసేవయు, మతసే
యుచేయుము" అని దీవించుచు, ఆసాధ్వి చితిలోపడి "సతి
యయ్యెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అమరసింహరాఠోడ్

300 ఏండ్లక్రిందటి మార్వాడ్ రాజగు రాజాగజసింహుని పెద్దకుమారుడు అమరసింహరాఠోడు. అతడు బాల్యమునుండియే మహాప్రచండుడు. అందుచేతనే అతనిని తనతండ్రి రాజ్యమునుండి వెడలగొట్టెను. ఆకాలమందు ఢిల్లీసామ్రాజ్య చక్రవర్తియగు షాజహానును విధిలేక ఆ అమరసింహు నాశ్రయింపవలసివచ్చెను. అతని పరాక్రమమునకు మెచ్చి పాదుషా, "నాగోరు"ను జాగీరుగానిచ్చి దర్బారులో గొప్పపదవినిచ్చెను. పాదుషా బావమరదియగు సలాబత్ ఖానుకును, అమరసింహునికిని మనస్పర్థలేర్పడెను. సలాబతు సమయమునకై వేచియుండ నది దొరక నేదొరకెను. అమరసింహునికిని, బికానీరు రాజాకును ఒక జాగీరువిషయమున వివాదము కలుగగా పాదుషాగారు సలాబత్ ఖాననే పరిష్కర్తగా నియమించెను. సలాబతు అన్యాయముగా బికానీరుపక్షముగా తీర్పుచెప్పెను. షాజహాను అమరసింహునిపై జుర్మానావిధించెను. దానిని వసూలుచేయుటకుగూడ సలాబతే నియుక్తుడయ్యెను. ఇంకచెప్పవలసిన దేమున్నది. పాదుషా దర్బారులో వజీర్లంజరి సమక్షములోనే జుర్మానాచెల్లించి పొమ్మని అమరసింహుని నిర్బంధించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"రాజపుత్రుని యాస్తియంతేయు ఖడ్గమే. దానితో ఇదిగో ఇప్పుడే నీజుర్మానా చెల్లింతును". అని కోపోద్రిక్తుడై రాథోడు తన తేలికయగు కరవాలముతో సఫాయిగా అ... నుండి సలాబతుతలను పుట్టచెండువలె నెగురమీాటెను. కోలా హాలముతో నిండిన సభ స్తబ్ధమయ్యెను. షాజహాను కడ్లునుర ముచు రాథోడును తీవ్రముగామండలించెను. "నీకును అ... మార్గము చూపవలెనా" అని రాజపుత్రవీరుడు హుంకరించెను.

భారత చక్రవర్తికి అతని సభలోనే, సర్దా రులయెదుటనే ఇంతటి యపచారమా? అందరును కత్తులుఝు పించుచు రాజపుత్రునిపై బడిరి. వారతనిపై పడుచుండగ అమరసింహుడు నాలుగుదిక్కుల అంగెలువేయుచు అందరి కొన్ని నిమిషములలోనే నేలబెట్టెను. చక్రవర్తికి భరింపరా యాగ్రహముకలిగెను. "వీనినిపట్టుడు లేకున్న, చంపుడు" అ... తన యంగరక్షకభటవర్గమునకు ఫర్మాను ఇచ్చెను. అందరును చుట్టుముట్టిరి. కాని అమరసింహు డావంతయు చలించక త... ఖడ్గమును మెరుపుతీగెవలె నలుదిక్కుల త్రిప్పుచు, త్రిప్పుతిప ...నకు నొక కొందరిని మట్టుపెట్టుచువచ్చెను. ఇక ఎదిరించువా... లేరు. చక్రవర్తి తక్తు (పీఠము)పై గజగజవణకుచుండెను. రా... పుత్రసింహము ఒక, గంతుతో పాదుషా సింహాసనముపై పడె... పాదుషా శీఘ్రబుద్ధితో పలాయితుడై తన జనానాలోని కు... తల దాచుకొనెను.

అప్రతిహతవీరుడగు అమరసింహుడు సింహమువలె రక్తరంజితమైన దర్బారురంగమున వీరవిహారము చేయదొ... గెను. చావక మిగిలిన భటులు కుందేళ్లవలె మూలమూలలం...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అమరసింహ రాథోడ్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఒదిగియుండిరి. గంభీరముగా, ప్రశాంతముగా నతడు కోటదాటి ఇల్లుచేరుకొనెను.

మరునాడు మరల దర్బారు. ప్రాతవజీర్ల స్థానములో క్రొత్తవజీర్లు. వారిమధ్యన నొక ఆకుల బీడా బంగారు తట్ట లోనుంచినారు. అమరసింహుని తలనుకోసికొనువచ్చు వీరుడే ఆబీడాను తీసికొనవలసియుండెను. వజీర్లు, సర్దార్లు ఒకరిమొగ మొకరు చూచుకొని అందరును తలవంచుకొనిరి.

"నాదర్బారులో అందరును గాజులుతొడుగు కొన్న వారేనా"

అంతయు నిశ్శబ్దమే.

"మీరందరును నపుంసకులేనా"

ఎవ్వరును తలలెత్తలేదు.

"ఇంత మందిలో నొక్కడైనను మగవాడు లేకపోయె గా". అని పాదుషా వాపోయెను.

తుదకు "అర్జున" అనువాడు బీడాపై చేయిపెట్టెను.

"అర్జున! అర్జున! అమరసింహుడు నీబావ. నీవు చాల నివాడవు. నీసాహసమునకు మెచ్చితిని. కాని నీచిరుతవయస్సు నుబట్టి నీకు మరల బీడాను విడిచిపెట్ట ననుమతియిచ్చుచున్నా ను". అని పాదుషాపలికెను.

"చిత్తము, హుజూర్. నాకేమియు భయములేదు. అనుజ్ఞనొసగుడు."

అర్జున బావమరదియైనను అమరసింహునిపై చాల కాలమునుండి ఈర్ష్యాళువైయుండెను. అర్జునచల్లగా బావగారి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యింటికరిగి చక్రవర్తికిని, నీకును సంధిచేయుదునని బహువిధ ములఁ బ్రార్థించి, యొప్పించి యమరసింహుని తనవెంట దేవిడీకి పిలుచుకొనిపోయెను. అభిమానియగు అమరసింహుడు చక్ర వర్తికి వంగిసలాము కొట్టడని అర్జునుండే ఆలోచించుకొని చక్రవర్తియెదుటి ద్వారమును చిన్నదిగా ఏర్పాటుచేయించి యుండెను.

"నేను ఈద్వారములో వంగిపోను" అని అమరసిం హుడు నిరాకరించెను.

"అట్లైన కాళ్లుముందు లోపలికిపెట్టి దూరుము" అని అర్జున ఉపాయముచెప్పెను.

"అది యొకవిధముగా అంగీకరింపవచ్చును." అనుచు అమరసింహుడు ముందు కాళ్లుపెట్టి సగము శరీరమును ప్రవేశ పెట్టగనే ద్రోహియగు అర్జున అతనిఎదలోపొడిచెను. మరణా వస్థలోసహితము అమరసింహుడు నీచద్రోహి(అర్జున)పై కత్తి విసరెను- ఆదెబ్బతో అర్జునముక్కు యెగిరిపోయెను. ముక్కిడి యైన అర్జున వీరమరణమునొందిన అమరసింహునితలను కోసి కొని పాదుషావద్దికి తీసికొనిపోయెను.

పాదుషాకు ఈముక్కిడి చర్యలు తెలిసినవెంటనే క్రుద్ధు డై బంధుమిత్రద్రోహుల కందరకు గుణపాఠముగానుండుటకై వానిముఖమునకు మసిపూయించి, గాడిదపైనెక్కించి, రాజ వీధులలో ఊరేగించి తర్వాత తలగొట్టించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భల్లూసింగ్

అమరసింహుడు అమరలోకమున కేగెననువార్త అతని భార్యయగు హరీరాణీకి తెలిసెను. ఆమె సహగమనముచేయ సమకట్టెను. కాని భర్తశరీరమును షాజహాన్ చక్రవర్తియొక్క "లాల్‌కోట" నుండి తెచ్చువారెవరు? అమరసింహుని భ్రాతృజుడగు రామసింగు సంసిద్ధుడయ్యెను. అతడింకను బాలుడే. పరివారమా నూర్గురుమాత్రమే! అతని ప్రయత్నము నిరర్థకమేయగునని హరీరాణి నిషేధించెను.

అమరసింహుని తమ్ముడు భల్లూసింగు. అన్నదమ్ములిద్దరెన్నడో కలహించుకొనియుండిరి. అయిన నేమాయె? ఇప్పుడాపత్కాలము. హరీరాణి భల్లూసింగునకు ఒక జాబు వ్రాసి తన భర్త కళేబరమును తెమ్మని ప్రార్థించెను. భల్లూసింగు ఆందోళనమున చిక్కెను. క్షాత్రధర్మము నిర్వహింపవలెనా? తనకది క్షేమకరముకాదు. అయినదేమో అయినది. ఇప్పుడా స్త్రీకై యింత యవస్థపడనేల? యని తుదినిర్ణయము చేసుకొనెను. అతని(భల్లూసింగు)భార్య కల్తీలేనిరాజపుత్రి. తన భర్తయొక్క నిశ్చయము నెఱిగినవెంటనే యిట్లు తూలనాడెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"స్వామీ! మీకు కత్తి తాకుడు సరిపడనట్లున్నది. ఈ చిన్న పనికి మీకెందుకుశ్రమ? తాము మనపిల్లల లాలించు ఇంటనే నీడలోనే కూర్చుండుడు. మీయుద్ధకవచాదులను, ఖ మును నాకిమ్ము పోయివచ్చెదను."

ఈమాటలు సూటిగా బల్లెముపోటువలె భల్లూసింగ్ నెదలో నాటుకొనెను. మారుపలుకక లేచెను. యుద్ధసన్న డమ్యెను. ౬౦౦ మంది అతనివెంట నడచిరి. ఢిల్లీనగరసమీ ములో యుద్ధసమాలోచనముచేసిరి. భల్లూసింగు ౫౦౦ భట లతో శవమును తెచ్చుటకు పోవునట్లును, నగరమువెలుప రామసింగు ౧౦౦ మందితో చితి సిద్ధముచేసి యుండుటన నిశ్చయింపబడెను.

భల్లూసింగు తన పరివారమునకు క్షాత్రధర్మమునువీడక ప్రాణములపై నాశపెట్టక తమ సంకల్పమును నెరవేర్చుటకై పురికొల్పుచు నగరమున ప్రవేశించెను. నగరద్వారముప శిపాయీలపైబడి, వారిని హతమొనర్చి, లాల్‌కోటనుజొచ్చి అమరసింగు శవముండుతావును జేరిరి. భల్లూసింగు భక్తితో తన యన్న శవమునెత్తికొని గుర్రముపైనుంచికొనెను. ఇంతలో నగరమందు కోలాహలమయ్యెను. పాదుషా సైన్యము తొంద రతొందరగా వచ్చిచేరెను. వేలకొలది సైన్యముచుట్టినను ఆ ౫౦౦ మంది తమ ద్విధారాఖడ్గములను విసరుచు కుప్పలుప శత్రుమూకను నరకుచు ద్వారమును సమీపించిరి. రాజపుత్ర వర్గము సన్నగిల్లుచుండెను. పాదుషాసైన్యములువచ్చి చేరుచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డెను. భల్లూసింగు, నగరద్వారముదాటెను. ద్వారమువద్దనే అందరును "శత్రువులనరికట్టుడు" అని ఆజ్ఞాపించి తనవదినె యగు హరీరాణికి తృటికాలములో తన యన్న శరీరమును సమర్పించెను. చితిమండుచుండెను. హరీరాణి తనభర్తను తన యొడిలో నుంచుకొని చితిలోకూర్చునెను.

ద్వారమువద్ద రాజపుత్రులందరును చంపబడిరి. మొగలుసైన్యము చితినిసమీపించెను. చితిచుట్టును భల్లూసింగు, రామసింగు, మిగిలిన ౧౦౦ మందితో కోటవలెనిలచి యుద్ధము చేయమొదలిడిరి. క్రమక్రమముగా ఒకరివెంట నొకరు మరణించిరి. భల్లూసింగు పెక్కుగాయములచే కూలబడెను. కాని చితినిచూచి తమశ్రమ, తమబలిదానమంతయును వ్యర్థమయ్యె నేమోయని విషాదముతో తహతహపడజొచ్చెను. చితివద్ద నుండిన పురోహితు డదిచూచి భల్లూసింగుతో చితిపూర్తిగా కాలినదనియు, ఇంకే సందేహమును వలదనియు చెప్పెను. ఆ మాటలువిని భల్లూసింగువదనము ప్రశాంతమయ్యెను. చిరునగవుతో ప్రాణములవదలెను. అతనిచేతిలోని కత్తి పురోహితుడు లాగుకొని చచ్చిపడు వరకు యుద్ధముచేసెను.

౬౦౦ మంది యుద్ధములో హతమైరి. వేలకొలదిసైన్యముండినను చక్రవర్తి సమక్షముననే అతనియాస్థాననగరమందే ఈకొలదిమందిచేసిన భీభత్సము నగరముపై సందెచీకటితో పాటు యావరించుకొనిపోయెను. చితికాలిన తావు బొఖారా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దర్వాజావద్ద. ఆదర్వాజ "అమరసింహదర్వాజా" అని నూతన నామకరణము కలిగెను. తమ పరాభవచిహ్నముగా ఆద్వార మును శాశ్వతముగా మూసివేయవలసినదని చక్రవర్తి యాజ్ఞా పించెను. ఆదర్వాజ మొన్న మొన్న క్రీ. శ. ౧౮౬౬ లో కెప్టన్ జార్జిస్టీల్ ఉత్తరుచే తెరువబడెను

అమరసింహమహావీరుని యశోగానము నేటికిని అజరా మరముగా రాజపుత్రస్థానమందు పల్లెపల్లెలో చేయబడు చున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇందుమతి

మార్వాడ్ సీమ హిందువులకు పవిత్రక్షేత్రమై యుండదగినది. కాని యదేమిచిత్రమో హిందువులు అనేక తీర్థస్థలాలను దర్శించుకొందురు కాని హిందూ మతరక్షణార్థమై బాలురు, వృద్ధులు, స్త్రీలు, పురుషులు, రాజులు, రైతులు అందరును రెండు మూడునూర్ల ఏండ్లవరకు తమ ప్రాణములను బలిగా నర్పించుచు వచ్చినట్టి దివ్యక్షేత్ర రాజమగు మార్వాడును నే డెవ్వరును చూడగోరరు.

ఈ మార్వాడ్ రాజ్యపు రాజులలో అమరసింహుడు, భల్లూసింగు ఎట్లు తమ తమ యవక్ర విక్రమమును ప్రపంచమునకు ప్రకటించిరో యది యెన్నిమారులు వినిననూ తనవి తీరని చరిత్రమైయున్నది.

అమరసింహుని తమ్ముడే జస్వంతసింగు. ఇతడు ఔరంగజేబుఆలంగీరు పాదుషా కాలమువాడు. ఇతనిపరాక్రమము ఔరంగజేబు పలుమారులు చవిచూచి నష్టపడియుండెను. రెండు, మూడు మారులు ఔరంగజేబుయొక్క సైన్యమునే యోడించి యుండెను. ప్రతిపర్యాయము ఆలంగీరాతనికి ఉన్నతపదవు లిచ్చుచునే వచ్చెను!

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ప్రయోజనా పేక్షతయా ప్రభూణాం ప్రాయశ్చల
గౌరవ మాశ్రితేషు"

ఔరంగజేబువంటి రాజనీతిజ్ఞుడు భారత దేశమున పుట్టలేదు. బహుశా ఇకపుట్టడేమో! చతురుపాయములకు ప్రతిపక్షవీరుడు లొంగకుండిన నతనివద్ద పంచమతంత్ర మొకటి యుండెను. అది ఒక చిన్నచిట్కా! విషముపెట్టుటయే! ఈ ప్రయోగము మన జస్వంతసింహునిపై ప్రయోగించెను. జస్వంతసింహుని పెద్దకుమారుడు కంటకుడేయుని తన యాస్థానమునకు పిలిపించికొని హసన్ముఖుడై, బాగుగాఆదరించి మన్నించి, ఒకమంచి కవచమును బహూకరించి, తనయెదుటనే ధరింప గోరెను. ఒక ఘడియలో ఆ యువకుడు విషదిగ్ధమైన కవచముచే ఘోర మరణమునొందెను.

జస్వంతసింహుని స్నేహితుడగు అంబరుపాలకుడగు మిర్జారాజాకును నిదే ప్రయోగము కావించెను.

జస్వంతసింహుని మరియిరువురు కుమారు లదివర కే మడసియుండిరి. జస్వంతుని భార్య ఇందుమతి శూరనారి. ఒక తడవ యుద్ధములో తన పరివారము హతముకాగా భర్తయగు జస్వంతు డొక్కడే గాయములతో మార్వాడు రాజధానికి తిరిగివచ్చినవార్తవిని ఇందుమతి నగరద్వారములను బంధించి "నాభర్త పిరికివాడుకాడు. రణరంగములో వీపుచూపువాడు నుకాడు. ఈ వచ్చిన పిరికివాడెవ్వడో నేనెరుగను" అని తూల నాడి, ముష్కరించి, కూర్చుండినట్టి వీరాంగన. ఔరంగజే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri



ఇందుమతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యొక్క మిత్రద్రోహముచేతను, విషప్రయోగముచేతను తన భర్త చనిపోగా తాను సహగమనము చేయ నుద్యుక్తయయ్యెను. కాని ఆమె గర్భవతిగా నున్నందున అందరును వలదని ప్రార్థించిరి. కొంత కాలమున కామె లాహోరు నగరములో "అజితసింహుని" కనెను. శిశువునుతీసికొని మార్వాడు వెళ్లుటకు ఆమెయు, ఆమె వెంటనుండిన ౨౫౦ మంది పరివారమును సంసిద్ధులైరి. ఢిల్లీమార్గమున పోవలసివచ్చెను. ఈ శిశువునుగూడ తన ప్రసిద్ధమూలికా ప్రయోగముననో, మరియెట్లో హతమొనర్చుటకై ఆలంగీరు చక్రవర్తి నిశ్చయించి యుండెను. మార్వాడువీరులకు ఈ బాలు డొక్కడే మిగిలిన రాజవంశాంకురము. ఈ ౨౫౦ పరివారమునకు పాదుషాగారి చేయని వాగ్దానములు లేనేలేవు. తర్జనభర్జనములతోను, లంచములతోను, జాగీరుసనదు ప్రదానములతోను, తుదకు "మీవాడు" రాజ్యమే అందరివశము చేయుదునను నాశతోను—తనకు తోచిన సకలనీతి విధానముల నన్నింటను వారిని భ్రమపెట్టెను. కాని ఈ ౨౫౦ మందియెదుట మృత్యుదేవతా స్వరూపము తాండవించు చుండినను, ఒక్కరైనను ద్రోహమునకు సిదపడకపోయిరి.

తుదకు ౫౦౦౦ భటులతో ఫౌలాద్‌ఖాన్ అను మొగల్ సేనాని రాజపుత్రుల గుడారములను చుట్టుముట్టి ముట్టడించెను. వీరి రాకను ముందే యెరిగినందున ఇందుమతి తన శిశువును ముకుందదాసఖిచీ అను విశ్వాసివెంట బంపియుండెను. ఫౌలాద్ ముట్టడించినవెంటనే రాజపుత్ర శిబిరములో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుండిన స్త్రీలు అగ్నిలోబడి భస్మమైరి. ఒక్క ఇందుమ
మాత్రమే స్త్రీలలో మిగిలియుండెను. ఆమె వెంట దుర్గాదా
రాథోడ్, రఘునాథదాసుభట్టి, హరనాథసింగు, రంఛోడ్ద
అనువీరులును, తక్కిన పరివారమును అంతయునుకలిపి ౨౫
యుండిరి. ఇందుమతియు, ఆమె భటులును ౫౦౦౦ శత్రు సైన
ముపైబడిరి. పోరు ఘోరమయ్యెను. మొగలులకు సంఖ్యాబ
ముచే నిర్లక్ష్యము. రాజపుత్రులకు ఆత్మీయ శక్తిసామర్థ్యమ
లందలి విశ్వాసముచే నిర్భయము, పైగా మృత్యువునే లెక్క
పెట్టనివారు. ఇందుమతి సైన్యాగ్రముననే యుండెను. త
పట్టాకత్తిని తీవ్రముగా ప్రయోగించుచు, సమరాశ్వము
మొగలుసేనలో నురికించుచు, కంఠముల తెగమీటుచు, శత్రు
సేనలో సందుచేసికొని పోవుచుండెను. ఆమెనే లక్ష్యముగ
నుంచికొని ఇతరవీరులును పోరుచు, శత్రుమూకను ప్రచం
వాతోద్ధూత పర్ణరాశినిబోలె చెదరగొట్టి తప్పించికొని వె
పోయిరి. కాని ౨౫౦ మందిలో ౨౦౦ మందికి పై హతమై
గాయములతో చావక మిగిలిన వారిలో మహారాణీ ఇందు
మతియు, ముందు ప్రసిద్ధుడు కానున్న దుర్గాదాసు రాథో
డును, ఠాకురుహరనాథసింగును నుండిరి.

ఒక స్త్రీ తన వేలకొలది సైన్యమును ఓడించి తప్పించు
కొనిపోయెనన్న వార్తవిని ఆలంగీరు తహతహకు అంతవే
లేకపోయెను.

సావిత్రీబాయి



మహారాజా శివాజీ దక్షిణ హిందూస్థానదిగ్విజయ యాత్రకై 20,000 సైన్యముతో వెడలి తంజావూరు వరకు రాష్ట్రము లన్నియు జయించుచు వెనుకకు మరలివచ్చెను. వేలావతీ నదీతీరము పొడవున వెళ్ళుచు బళ్ళారిని సమీపించెను.

ఇప్పటి రాయలసీమలో చేరిన బళ్ళారి మొదటిపేరు బేల్ వాడి. బేల్ అనగా బిల్వము. పవిత్ర బిల్వక్షేత్రము అసి బేల్ వాడీకర్థము. ఈపదమే అపభ్రంశముపొందిబళ్ళారిగా పరిణమించినది. ఆకాలములో బళ్ళారిఒక "పాలె"గారిపరిపాలనములో నుండెను. శివాజీ సైన్యము నగర పరిసరములందు విడిసియుండగా బళ్ళారిపాలెగారు నిష్కారణముగా శిబిరములపై బడి కొందరిని చంపి, కొన్ని బండ్లపై సామగ్రిని, కొన్ని గుఱ్ఱములను పట్టుకొని పోయెను. మహారాజు క్రుద్ధుడై బళ్ళారిని ముట్టడివేసెను. కోటలో తినుబండారము కావలసినంత యుండుటచేతను, కోటగోడలు ప్రబలమైనవగుటచేతను ముట్టడివేసి కూర్చొనటవలన కాలహరణ మగునని మహారాజులుంగారు కోటపైబడి, గోడలను ద్వారములను పగులగొట్టుటకై సేనకాజ్ఞాపించి, తాను కొందరిని తీసికొని కోటవద్ది బయటి యిండ్లను తగుల బెట్టెను. ఆయిండ్లనుండి జ్వాలలు బయలుదేరగా కోటలోని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వారు సంచలించి దిగ్భ్రమచెందిరి. ఈ సందడిలో తన సైన్యము కోటగోడల నెగబ్రాకెను. పాలెగారు తనసైనికులను బురికొల్పుకొనుచుండగా శివాజీసైనికు లతనిపైబడి నరికివేసిరి. బళ్ళారిసైన్యము భీతిల్లి పారిపోజొచ్చెను. ఆక్షణములో పాలెగారిభార్యయగు సావిత్రీబాయి తన భర్త చచ్చినందులకై సామాన్యులవలె దుఃఖించుచు కూర్చొనక తన భర్తయొక్క సమరాశ్వము నెక్కి, డాలు ఎడమచేతను, కత్తిని కుడిచేతనుబట్టి పారివచ్చు తన సైన్యము నరికట్టి తనవెంట రమ్మని పురికొల్పుకొనుచు శివాజీ సైన్యముపై మహా ప్రవాహమువలె ముంచికొనివచ్చి అనేకుల బడగొట్టి తక్కినవారిని కోటనుండి బయటికి తఱిమెను. శివాజీ సైన్యము దిగ్భ్రాంతిచెందెను. ఆవీరనారి ౨౭ దివసములవరకు నిరంతరముగా యుద్ధముచేయుచు మహారాష్ట్రసైన్య వారాశికి చెలియలికట్టయై నిలిచెను. ఇరువదియేడవ దినమునాడు మహారాష్ట్రులు ప్రధాన ద్వారమును పగులజేల్చి కోటను ప్రవేశించి వశపరచుకొనిరి. తన సైన్యము హతమై చెదిరిపోయి, పట్టుపడి, భిన్న భిన్నమైనది గుర్తించి సావిత్రీబాయి యుద్ధము చాలించెను. ఆమెను శివాజీ వద్దికి గౌరవముతో గొనివచ్చిరి. శివాజీ మహారాజు ఆమెకు వినయపూర్వకముగా నమస్కరించి గౌరవించి "తల్లి, ఇది క్షాత్రధర్మము, నీకు కలిగిన విపత్తునకై నాకు పరితాపము కలిగినది" అని అనునయవాక్యములచే ఓదార్చి ఆమె తన సామంతవర్గములో చేరియుండునట్లు ఒప్పించి కోటను మరల అమెకు వశపరచి తుంగభద్రానదిని దాటి సహ్యాద్రిపర్వతముల చేరుకొనెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాజీ దేశ్పాండ్యా

ఛత్రపతి శివాజీ మహారాజు తనపై ప్రబల సైన్యముతో దాడివచ్చిన అఫ్జల్ ఖానును చంపి వాని సైన్యము నోడించినవార్త బిజాపూరులో చావగామిగిలి పారివచ్చిన సిపాయీలవలన తెలియగా నగరమంతయు రాగి ప్రాకువలె సంచలించిపోయెను. అఫ్జల్ఖాను, బిజాపూరు సుల్తానగు అలీ ఆదిల్‌షాకు తమ్ముని వరుసవాడు. ఆదిల్‌షా తల్లి కొన్ని దినములు ఈవ్యసనముచే కూడుదినక నేలబట్టెను. అవమానమా భరింపరానిదయ్యెను. హబ్షీ (Abyssinian) సిద్దీజోహార్‌కు సైన్యాధిపత్యమిచ్చి ౧౦౦౦౦ గుఱ్ఱపుసవార్లను ౧౮౦౦౦ కాల్బలమును వెంటనిచ్చి శివాజీ నోడించి బందీగా పట్టుకొనివచ్చుటకై సుల్తాను ఆజ్ఞాపించెను. ఇంతటి గొప్పసైన్యముతో సిద్ధీజోహారు సేనాని ప్రయాణమై శివాజీఛత్రపతి కొలదిసేనతోనుండినట్టి పన్హాలాకోటను ముట్టడించెను.

పన్హాలాకోట ఇప్పటి కొల్హాపూరునకు సమీపములో నుండునట్టిది. వానకాలము సమీపించినవెంటనే జోహార్ ముట్టడియెత్తివేయునను నాశతో శివాజీ యుండెను. మహారాష్ట్రులారి తేరిన తమకూటయుద్ధములు (Guerilla warfare) మొదలు పెట్టిరి. కొండలచుట్టునుండు మావళీలు రాత్రులందు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జోహారు సేనపై పడి వీరైనంతవరకు శత్రువుల తునుమాడి వెంటనే కొండచరియలలో మాయమగుచుండిరి.

వర్షకాలము ముంచుకొనివచ్చెను. ధారాపాతముగా వర్షములు కురియజొచ్చెను. కాని మూడు నాలుగు మాసములైనను సిద్దీజోహారు తన ముట్టడిని వదలలేదు. తుదకు ఒకనాడు శివాజీ తాను సంధిచేసుకొన గోరినట్లు వార్తనంపెను. సిద్దీజోహారున్ను, శివాజీయున్ను కలసి సంధివివరములనుగురించి చాల సేపుమాట్లాడి మరునాడు ఒప్పందలను అంగీకరించుటకై నిర్ణయించుకొనిరి. తుదకు శివాజీవశంవదుడయ్యెనని బిజాపూరుసైన్యము సంతోషముతో మైమరచెను. సైన్యములో జల్సా (విందు)లు మెండయ్యెను. అశ్రద్ధయెక్కువయ్యెను. ఇచ్చట శివాజీకి చింతాభరముచే నిద్దురపట్టలేదు. మధ్యరాత్రివేళ ఆప్తులగు కొలదిమందిభటులతో కోటయొక్క దొంగదిడ్డిలనుండి బయటపడి నిశ్శబ్దముగా పశ్చిమాభిముఖుడై ౪౦ మైళ్లదూరములోనున్న విశాలగడీకోటకు శివాజీ ప్రయాణమయ్యెను. మార్గమంతయు పర్వతమయము. ౪౦ మైళ్ల దూరమే యున్నను గంటకు ౨-3 మైళ్లకన్న నెక్కువగా నడువజాలరు. తెల్లవారువరకే బిజాపూరు సైన్యములో శివాజీ పారిపోయినవార్త వెల్లడియయ్యెను. అఫుజల్ ఖాను కుమారుడు ఫజల్ మహమ్మదు అనువాడు జోహారు సేనానితోగూడి తనతండ్రిని జంపినవానిపై పగతీర్చుకొనుటకై వచ్చియుండెను. శివాజీ పారిపోయెనన్న వార్త వినినవెంటనే ఒక సైన్యదళమును తీసికొని మహావేగ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముతో వెన్నంటి విశాలగడీ యింకను ౬ మైళ్ళదూరములో నున్నదనగా శివాజీని అతని యనుచరులను సమీపించెను.

ఆపత్సమయములందే శివాజీ బుద్ధిచాకచక్యము పరిణతి పొందునట్టిది. ఆ వచ్చుశత్రుసైన్యమును ప్రాణములతో నరికట్టుటకై కొందరి "మావళీల"ను (మహారాష్ట్రములో యుద్ధకాలమందు భటులుగామారుచుండిన వ్యవసాయకులు) బాజీ దేశపాండ్యా నాయకత్వమున నియమించి తాను విశాలగడీచేరినవెంటనే అయిదుమారులు ఫిరంగీధ్వనులను కావింతునని చెప్పిపోయెను.

బాజీదేశపాండ్యాకు "బాజీప్రభు" అనియు అపరనామధేయము. ఈశూరాగ్రేసరుడాదినమున ప్రకటించిన యపూర్వయుదకౌశలము ప్రఖ్యాతవీరుల చరిత్రులలో అగ్రస్థానము వహించునట్టిదై యున్నది.

ప్రాచీనములోని గ్రీసుదేశపు లియొనిడాసు తన 300 మందితో మరణించిన ధర్మపోలీరంగము పెద్దపర్వతములోని యొకయిరుకుకనుమ. బాజీదేశపాండ్యా తనకొలది పాటి భటులతో యుద్ధముచేసిన స్థలముననో చిన్నగుట్టలుండెను. వానిమధ్య విశాలమైన స్థలముండెను. ఆస్థలమును పంఢర్ పాని (తెల్లనినీరు) అనిపిలుతురు. ఆగుట్టలమధ్య పెద్దవాగు ప్రవహించుచుండెను. అట్టిపంఢర్ పానీ రంగమందు బాజీదేశపాండ్యాను ఫజల్ మహమ్మదు తనసేనలతో ఢీకొనెను.

బాజీకేవలము వీరవరుడేకాడు, అపూర్వయుద్ధకళానైపుణ్యముకలవాడు. యుద్ధకళలో వరుసలువరుసలుగా సైన్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముల తీర్చినడపించుటను పాశ్చాత్యులు కనిపెట్టిరి. మొదటివరుసలోనివారు పడిపోయినప్పుడెల్లను రెండవవరుసలోనివారు ఆ స్థానమును పూరించుటకై యీనియమముచేసినారు. బాజీ ప్రభువు ప్రకృతానసరమును బట్టి క్రొత్తపద్ధతి కనిపెట్టినాడు. తనభటుల నందరిని వలయాకారముగా నిలిపినాడు. బయటి వలయమువారు చనిపోయిన లోపలివలయము వారు ఆస్థానములో వచ్చి చేరుటకై యేర్పాటుచేసెను. ఇట్లు చేయుట యేలన శత్రుసేన అపారము. వారు తమను చుట్టుముట్టిన తాము సంక్షోభావముతో నుండగలరు.

పోరు సంకులమయ్యెను. మొదటిదళమును అవలీలగా బాజీనరికివైచెను. మరల రెండవదళము చుట్టుకొనెను. అదియు తరుమగొట్టబడెను. మిట్టమధ్యాహ్న కాలమయ్యెను. మావళీలలో తమనాయకుడగు బాజీ శౌర్యాగ్ని వ్యాపించుకొనెను. ఒక్కరును సంచలించరు. సంఖ్య తగ్గుకొలది సాహసమెక్కువగుచుండెను.

జోహారుసేనానిచే వెనుకనుండి పంపబడిన సైన్యదళములు మరికొన్ని చేరుటచే భీతాత్ములైన ఫజల్‌మహమ్మదు సీపాయీలకు ఉల్లాసమినుమడించెను. "అల్లాహూ అక్బర్" అని కేకలిడుచు ద్విగుణీకృతోత్సాహముతో వారందరును దేశపాండ్యాను, అతనియనుచరులను చుట్టుకొనిరి. దేశపాండ్యా సిబ్బంది సంచలించెను. వీరిభయమును బోగొట్టుటకై దేశపాండ్యా అత్యంత భయంకరముగా యుద్ధము చేయదొడగెను. శత్రుసేనలలో ఎదుట పడినవారినందరిని నరుకుచుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తానును పలుగాయములచే గాసిలెను. కాని యింకను ఫిరంగీ ధ్వని వినబడలేదు. తన ఏలికయింకను విశాలగడీచేరలేదు. ప్రాణాపాయకరములగు గాయములను గూడ లెక్కసేయక పోరుచుండెను.

అంతలో అయిదుఫిరంగీధ్వనులు దిక్కులు పిక్కటిల్లు నట్లుగా మావళీలకు సంతసమును, బీజాపూరుసైనికులకు నిర్వే దమును కలిగించుచు ధ్వనించెను. "నాయేలిక యాజ్ఞాపరిపాల నము పూర్తి అయినది. ఇంక ఈబాజీ సుఖముగా ప్రాణముల వీడుచున్నాడు" అని పల్కుచు బాజీ ప్రసన్నవదనముతో రణభూమిపై పడిపోయెను. మావళీలు అతని కళేబరమును ఎత్తికొని విశాలగడికి ప్రయాణము సాగించిరి. ఆనాడు దేశ పాండ్యాయు, అతని మావళీ వీరులును చూపిన చండశౌర్యము శత్రువుల భయాజర్జరితులనుగా జేసెను. మావళీలు తమనాయ కుని శరీరమును తీసికొనుపోవుచుండ బిజాపూరుయోధులు అడ్డుపచ్చుటకైనను ధైర్యముచాలనివారైరి. శివాజీ తన విశ్వాసపాత్రుడైన బాజీశవమునుజూచి అఖండముగా కన్నీరు కార్చుచు అత్యంతముగా దుఃఖించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తానాజీ మాలుసురే

వీరమాత జిజాబాయి ఒకనాడు దంతపుదువ్వెనతో తల దువ్వుకొనుచు తన ప్రతాపగడ్ కోట పైనుండి తూర్పు దిక్కు చూడగా మధ్యాం దినమార్తాండుని కిరణ ప్రసారముచే నిగ నిగనుని తెల్లని మేడలతో కోడిగ్రుడ్డువలె మెరయుచు సింహగడ్ కోట దూరమందు కనుపించెను. ఆదిక్కు అట్లేచూచుచు దీర్ఘాలోచననుండి విషాదములో బడినిన్న మొన్న టివరకు మావశమందుండి నేడు మామతద్వేషియగు ఔరంగ జేబు వశమయ్యెగా అని క్రమముగా క్రోధావేశముపొంది వెంటనే యొక సవారును "రాయగడ్ లోనున్న తనకుమారుని ఛత్రపతిశివాజీమహారాజును తక్షణమే యెట్లున్న వానినట్లే, భోజనము చేయుచుండినను మానుకొని చేయియైనను కడుగు కొనక, రావలసినదిగా నాయానతి వినిపించుము పొమ్మ" అని యాజ్ఞాపించెను. మాతృవాక్య పరిపాలకుడగు శివాజీ అన్ని పనులను వదలుకొని వార్త వచ్చిన వెంటనే పయనమై వెళ్ళి, తన తల్లి కాళ్లపై తలవాల్చెను. జిజాబాయి కొడుకును సర్వ దిగ్విజేతవుకమ్మని దీవించి తనతో పాచికలాడుమని నిర్బంధించెను. శివాజీ నిరాకరించెను. జిజాబాయి స్వభావముచే పట్టిన పట్టు వదలనట్టిధీర. ఒప్పుకొనక తప్పదయ్యెను. పందెములో శివాజి ఓడిపోయెను. "అమ్మా పందెము నీవే గెలిచితివి. నీ యిష్టమున్న కోటను తీసికొనుము" అని పలికెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"నాకు సింహగడ్ కోటయే కావలెను. దానిని నావశ ముజేయుము." అని తల్లికోరెను.

"అదిప్పుడు నాతో కానిపని".

"అయితే నేనుపిరికివాని తల్లిననియా నీ యభిప్రాయము".

"అదికాదు. ఆకోట అత్యంత దుర్భేద్యమైనది. ఎన్ని వేల సైన్యముతో ముట్టడివేసినను అది వశముకానట్టిది".

"అయితే ఏమాయె, నాకాకోటయే కావలెను. నీకీ మధ్య యెవ్వరో పిరికిమందు పోసినట్లున్నది."

"ఆకోటను రక్షించువాడు ఉదయభానుడను మహా యోధుడు. రాజపుత్రపఠాన్, అరబ్బువీరులు ఆకోటను ఏమరక కావలి కాయుచున్నారు. అయినను కొంతకాల మాగుడు. చుట్టుపట్టుల కోటలను క్రమముగా సాధించుచున్నానుకదా. అదియు సాధించితీరుదును.

"ఎన్నడో సాధించుట నాకు సరిపడదు. నాకిప్పుడే "సాధించి యీయవలెను.

శివాజీ దీర్ఘాలోచనా నిమగ్నుడై ఎట్టకేలకు తల్లికి మాటయిచ్చి ఆమెను తనవెంట రాయగడ్ కోటకు పిలుచు కొని పోయెను.

ఈ సాహసకార్యమును ఎవ్వరు నిర్వహింతురోకదా అని శివాజీఆలోచించుచుండగా "ఉమ్రాతే" సూబేదారును, మహాశూరుడును, తన సేనానాయకులలో పేరుగన్నవాడును అగు తానాజీ జ్ఞాపకమువచ్చెను. తత్క్షణమేరమ్మని ఆతనికి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జాబు వ్రాసెను. తానాజీ తన కుమారుడగు "రాయిబా"కు వివాహము నిశ్చయించి పెండ్లి ఏర్పాటు సందడిలో మగ్నుడై యుండెను. ఛత్రపతి పంపినజాబుచూచిన వెంటనే పెండ్లికార్యములన్నియు ఆపి, డాలుకత్తి తీసికొని, తన పినతండ్రియగు శేలారుతోను, తమ్ముడగు సూర్యాజీతోను, ౧౦౦౦ మంది మావళేలతోను తన ఏలికసేనలో వచ్చిచేరెను. తాను శివాజీకన్న వృద్ధుడగుటచేతను, చనువు కలవాడగుటచేతను "ఏమయ్యా! కొడుకు పెండ్లికూడ చేయనియ్యవు. ఇంత తొందరపని యేమివచ్చి నెత్తినపడినది". అని మందలించెను. "నాకేమి తెలియునోయ్. మన అమ్మగారిని విచారించుము" అని శివాజీ జవాబుచెప్పెను. జిజాబాయి సమయస్ఫూర్తి గలిగినట్టిది. తానాజీ ఆమె కాళ్లపై తన రుమాలనుబెట్టి "తల్లీ! నీకేమి కావలెనో సెలవిమ్ము. సాధించి తెచ్చి యిత్తును". అని పలుకగానే "నాయనా! నీవంత వాడవనేకదా పిలిపించితిని. నీవు మహావీరుడవు. నా శివాజీ తర్వాత నీవేనాకు పుత్రసమానుడవు. నీవు సాధించని కార్యముండునా" అని పలుకుచు, జ్యోతిని వెలగించి అతని మొగముపై మూడుమారులుత్రిప్పి "చిరంజీవుడవుకమ్ము" అని కడతలపై మెటికవిరిచి "బిడ్డా! నాకు సింహగడికోటను వెంటనే వశపరిచియియ్యవా? ఇదే నేనుకోరిన చిన్నకోరిక". అని తిన్నగా తెలిపెను.

శూరాగ్రేసరుడగు తానాజీ జంకుకొంకులేక రెండవ ఆలోచన లేవిచేయక "అదెంతపని, ఇప్పుడే బయలుదేరుదును. కోటపై రేపటివరకు మనఝండా ఎగురవేయుదును. జయసూచకముగా అయిదుతోపులు కాల్పింతును. మీకే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మియు సందేహమువలదు" అని పలికెను. శేలారు, సూర్యాజీలతోను తన ౧౦౦౦ మంది మావళేలతోను తానాజీమాల్ సురే సింహగడ్‌కు ప్రయాణమయ్యెను. కోటకొకటి రెండు క్రోసుల దూరముననే అడవులలో తన సేననుదాచియుంచి తానాజీ యొక్కడే కోటను సమీపించెను. కోటకు ఒక మైలు దూరములో అడవిజాతివారగు "కోలీ"లు అతనిని పట్టుకొనిరి. "ఓయీ! నేను సఖారామ్ గ్రామము పటేలును. మీరెరుగరా? వేటకై రాగా పెద్దపులి తరుముటచే యిటు పారివచ్చితిని" అని వారికి నచ్చచెప్పి, చెలిమిచేసుకొని వారికి తమలపాకులు, వక్కలు, నల్లమందు పంచిపెట్టెను. కోలీలు సంతోషపడిరి. అటుపై వారికి ధనము, బంగారు బహుమతిగానిచ్చెను. వారు పూర్తిగా వశవర్తులైరి. అప్పుడు యథార్థమంతయు వారికి చెప్పి తనకు కోట మర్మమంతయుచెప్పిన కోట సాధించిన తర్వాత వారందరికిని మంచి మంచి ఇనాములు శివాజీ మహారాజుచే నిప్పింతుననెను. కోలీ లిట్లుచెప్పిరి:—

"కోటను ఉదయభానుడు ౧౮౦౦ రాజపుత్రులతోను, పఠానులతోను, అరబ్బులతోను కాపాడుచున్నాడు. ఉదయభానుడు మహాబలాఢ్యుడు. వాడు తిండిలో బకాసురుడే. పూటపూటకు వానికొక్కనికే ఒక మేకపోతు కావలెను. వానికి ౧౮ మంది భార్యలు. ౧౨ మంది కొడుకులు. వాని సేనాని సిద్దీహిలాల్, వాడు హిడింబునికి అన్ననో, తమ్ముడో అయినట్టివాడు. సిద్దీహిలాలునకు ౯ మంది పెండ్లాలు. కోటలో చంద్రావలి అను మనుష్యులచంపు ఏనుగున్నది. కోట నలుది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుక్కల రాత్రింబగళ్ళు కావలి కాయుదురు. ఏదిక్కుచూచినను ఎక్కుటకు వీలులేదు. కాని తూర్పుదిక్కున నుండు కల్యాణీ ద్వార సమీపమందలి డోంగ్రీ గుట్టవద్ద ఏమైన మీరు సాహసించిన సాహసింపవచ్చును." తానాజీ నడిరేయిమీరినతర్వాత మెల్లగా తన తావునుండి సేనతోకదలి, కల్యాణీ ద్వారమువద్ద చేరి అచ్చట తన తమ్ముడగు సూర్యాజీని సైన్యముతోనుంచి నూరుమంది సాహసికులను మాత్రమే తీసికొని డోంగ్రే గుట్ట దిక్కునడిచెను. తనవెంట శివాజీ పెంచినట్టి "యశ్వంత్" అను ఉడుమును తీసికొని వెళ్ళియుండెను. ఈ యశ్వంత్ ఇదివరకే ౨౭ కోటల నెగబ్రాకి శివాజీకి గొప్పసేవ చేసియుండెను. తానాజీ యశ్వంతు నెత్తిపై టెంకాయకొట్టి కుంకుమబొట్టు పెట్టి పూజించెను. తర్వాత దాని నోటిపై తేనెపూసి నడుమున త్రాడుకట్టి కోటగోడపై విడిచెను. ఉడుములకు తేనె అనిన అమృతప్రాయము. దానివాసన తగిలిన అదిదారకు వరకు పర్వతములుగాని, మహా వృక్షములుగాని ఎగబ్రాకుచుండును. యశ్వంతు తేనెవాసనచే నేటుగా, సూటిగా ప్రాకుచు ప్రాకుచు కోటపైకివెళ్ళెను. తానాజీ మొట్టమొదట తనఖడ్గమును పండ్లతో బిగబట్టి త్రాడుబట్టుకొని పై కెగబ్రాకెను. తర్వాత అతని పినతండ్రియగు శేలారు ఎక్కెను. తర్వాత ౫౦ మంది వరకు భటులు ఎక్కిరి. అంతలో యశ్వంతు నడుమున కట్టినత్రాడు తెగిపోయెను, కోటపైన ౫౦ మందియే యుండిపోయిరి. శేలారు భయగ్రస్తుడై దుముకబోయెను. తానాజీ తనఖడ్గమును ఝుళిపించి, కంఠము నెగురమీటుదునని భయపెట్టి ఆ ౫౦ మందితోనే కోటలో ప్రవేశించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిబిడాంధకారము. సిపాయీలు గాఢనిద్రలో నుండిరి. తానాజీ వారిని చప్పుడు సద్దుచేయక దీర్ఘ నిద్రలో ముంచి మొదటి ద్వారమువద్ద సిపాయీలను జంపి కల్యాణీద్వారము దిక్కు నడిచెను. ఇంతలోకోటయందు కోలాహలమయ్యెను. సిపాయీల నందరిని జాగ్రత్తులచేయుటకై నగారా దబదబ మ్రోయింపబడెను. సింహగడీవారు శత్రువులెట్లువచ్చిరో, యెందరువచ్చిరో ఏమూలలలో ఏమైనదో అని భయగ్రస్తులై తమ ఏనుగును మొదట శత్రువులపై విడిచిరి. అది తానాజీ యుండు తావునకువచ్చి తొండముతో తానాజీ భటులను విసరి కొట్ట దొడగెను. తానాజీ ఒకటే దెబ్బతో దానితొండమును నరికి, దానిపై కెగిరి మస్తకముపై ఖడ్గప్రహారముల చేయుచు చంపి కూల్చెను. సిద్దీహిలాలాలున కీసంగతి తెలిసి, తన గురు భార్యలను చంపి ఖడ్గహస్తుడై తానాజీపై బడెను. శత్రువులు కొలది మందియేయని గ్రహించి హిలాలిట్లుపలికెను. "అరే! వ్యర్థముగా ఎందుకు చావవచ్చితివి. పూరిగరచి చెప్పులు నెత్తిన బెట్టుకొని క్షమాపణగోరుకొనుము. లేకున్న నీపెద్దల నీకిప్పుడే చూపింతును" తానాజీ ప్రత్యుత్తరము కరవాలముచేతనే యిచ్చెను. సిద్దీతలపై బలముకొలది దెబ్బకొట్టగా తలనుండి కంఠమువరకు రెండుపాయలుగా చీలి వాడు క్రిందబడిచచ్చెను.

తానాజీభటులు కొందరు ఈ కోలాహలములో కల్యాణీద్వారమువద్దకిపోయి ద్వారపాలకులతో పోరి, వారినిజంపి ద్వారమును తెరచిరి. సూర్యాజీ తనసైన్యముతో భీకరధ్వానులు చేయుచు లోపలికిపడ దుమికెను. సారామత్తుచే తనభార్యలతో లీలావిలాసములందు ప్రొద్దుపుచ్చుచున్న ఉదయభానునికి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దుర్వార్తలన్నియు తెలిసెను. తన కుమారులను యుద్ధము చేయబంపెను. వారును చనిపోయిరి. తుదకు తనభార్యలనందరను తనకత్తికి బలియిచ్చి స్వయముగా యుద్ధరంగములో జొరబడెను.

ఉదయభానుడు భయంకర స్వరూపుడు, నల్లనివాడును, క్రూరకర్కశకాయుడును నై యుండెను. తానాజీకూడ తక్కువవాడు కాడు. ఇంచుమించు ౫౦ సంవత్సరములవాడు. తానాజీ ఆజానుబాహుడు, విశాలవక్షస్థలమును భయంకరశ్మశ్రువులును కలవాడు. పెద్దతలపాగను ధరించినాడు. సాముచే కండలుతిరిగిన యంగములు కలవాడు. ఖడ్గమును త్రిప్పుటలో మహా నిపుణుడు. ఉభయవీరులకును అరగంటకాలము తీవ్రముగాపోరు జరిగెను. అయినను తానాజీ ఆయుఃప్రమాణము పరిపూర్తి అయియుండెను. ఉదయభానుని ప్రహారములచే తానాజీ నిహతుడై ఏనుగవలె కూలిపడెను. తానాజీ పినతండ్రియగు శేలారు వెంటనే ఉదయభానునిపై బడి, వానిని పొడిచిచంపెను. మొగల్ నాయకులందరును హతులైరి. కోటలోనివారి కిక దిక్కెవ్వరును లేకపోయిరి. బయటి సైన్యము లోపలికి ప్రవేశించి ౧౦౦౦ మందికి పైగా హతమొనర్చెను. మిగిలిన వారును అన్ని దిక్కుల చెదరిపోయి యుండిరి. హతశేషులు శరణువేడి ప్రాణముల దక్కించుకొనిరి.

సూర్యాజీ ఢిల్లీఝుండాను క్రిందికిలాగి చించి పారవైచి తమ కాషాయధ్వజమును ఎక్కించెను. అయిదుతోపులు కాల్పించెను. ఆనిశ్శబ్ద నిశీధమందు ఆ విజయధ్వానములు రాయగడిలో ప్రతిధ్వనించి విజయఢంకా మ్రోగించెను. సింహ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శివాజి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గడ్ కోట శిఖరముపై బండ్లకొలది కట్టెలగాల్చి నెగళ్ళు వేసి రాయగడ్‌కు నిస్తంత్రివార్త తెలిపిరి. తెల్లవారువరకు ఛత్రపతి శివాజీ మహారాజు సింహగడీనిచేరెను. సూర్యాజీ, సేలారు మున్నగు వారందరును అతనిని ఎదుర్కొని జయజయ ధ్వానములతో ఆహ్వానించిరి. కాని తనకు ప్రాణతుల్యుడైన, తన తల్లిచే తనకు సోదరుడుగా నిర్ణయింపబడిన తానాజీమాత్రము ఎదురుకొనలేదు. ఆశూరాగ్రేసరుడు తప్పక కోటకు బలియయ్యెనని గ్రహించెను. ఆనందమంతయు విషాదముగా మారెను. ధీరోదాత్తనాయకుడు గాన ప్రశాంతముగా కోటనెక్కుచు పోయెను. కోటయంతయు తానాజీ కొరకై వెదకుచు నలుదిక్కులచూచుచు తిరిగెను. తానాజీ శవమును చూచినవెంటనే ఆశవమువద్దనిలిచి, అట్లే ఆతనినిచూచుచు కన్నీరు కార్చెను. శవమును కౌగలించుకొనెను. ఎవరోయొకరు మహారాజా! ఏలదుఃఖించెదరు సింహందితోనే ఎవరునుసాధించనట్టి ఈ సింహగడీకోట మరల మీావశమయ్యెను కదా! అనిహెచ్చరించిరి. శివాజీదుర్భరవిషాదముతోనిట్లు పలికెను.

"గడ్ ఆలా
పణ్
సింహ గేలా
గడీ వచ్చెను.
కాని
సింహము చచ్చెను."

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అబ్దుర్ రజ్జాఖ్

క్రీ. శ. ౧౬౮౭లో గోలకొండ సుల్తాను యొక్క సేనానియగు ఇబ్రాహీంఖాను ద్రోహియై మొగల్ సేనలో చేరినందున అబుల్ హసన్ తానాషా నిరుత్సాహియై ఔరంగజేబు కుమారుడగు షాహ్ ఆలంకు లోబడెను. ౧ కోటి ౨౦ లక్షల రూపాయిల నష్టపరిహార మిచ్చుకొనెను. మలిఖేడు మున్నగు జిల్లాలను వదలుకొనెను. వెండిసంకెళ్లతో షాహ్ ఆలం యువరాజునెదుట దీనుడై నిలిచి క్షమాపణ వేడుకొనెను. అక్కన్న, మాదన్నల తలలు కూడ కానుకలుగా సమర్పించుకొనబడెను. కాని ఔరంగజేబు చక్రవర్తికి తృప్తి కలుగకపోయెను. తానే స్వయముగా ప్రబలసైన్యముతో ఏదో మిష కల్పించికొని గోలకొండను ముట్టడించెను. తన కప్పము చెల్లించలేదని తొందరపెట్టెను. అబుల్ హసన్ ప్రజలనుండి దమ్మిడీ దమ్మిడీలాగి తాను ధరించునగలను, బేగముల సొమ్ములన్నింటెని ఊడ్చి ఆలంగీరునకు పంపెను. అప్పటికిని లాభము లేకపోయెను. అబుల్ హసన్ కోటబంధించికొని లోపలకూర్చునెను. అత్యంత విశ్వాసపాత్రుడైన అబ్దుర్ రజ్జాఖ్ సేనానియయ్యెను. ముట్టడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నెలలపర్యంతము జరిగెను. కోటచుట్టునుండు అగడ్తను పూడ్చుటలో వేలకొలది మొగల్ సేన హతమయ్యెను. ఒకచోట మూడు సురంగములుచేసి తుపాకిమందునింపి అంటించిరి. ఆ మందు వెనుకకుతిరిగి మొగలు సైన్యమునే చంపెను. అబ్దుర్ రజ్జా ఇదివరకే దానిని గుర్తించి కోటలోపలినుండి సురంగములుచేసి ఆ మందువరకు నీరునింపియుండెను.

ఆలంగీరు అగడ్త నింపుచుండెను. వర్షములు వచ్చి అంతయు కొట్టుకొనిపోయెను. మరల ప్రారంభించెను. అబ్దుర్ రజ్జాఖ్ సమయముకనిపెట్టి తటాలున కొంత సేనతో మొగలుల పైబడి నాశనము చేసిపోవుచుండెను. వీడే మహాప్రబలుడని ఆలంగీరు గ్రహించి అబ్దుర్ రజ్జాఖునకు స్వహస్తాక్షరితో జాబు పంపెను. తనకు సహాయము చేసినట్లైన రజ్జాఖునకు ఉన్నతోద్యోగము నిత్తుననెను. రజ్జాఖ్ తనసైన్యమంతయు నొకచో చేర్చి ఆలంగీరులేఖను చదివి వినిపించి ప్రత్యుత్తరముగా దానిని చించి గాలికి విడిచెను.

ఆలంగీరు సేనానియగు ఫీరోజుజంగొక నాటిరాత్రి కొందరితో కోటగోడలకు నిచ్చెనలువేసి యెగబ్రాకెను. కొందరు కోటగోడలకు చేరిరి. తక్కినవారు నిచ్చెనలపై నెక్కుచుండిరి. అప్పుడు కోటలోని యొక కుక్క వారినిచూచి, "భౌ, భౌ" రావములలో కోటలోనివారిని మేల్కొలిపెను. శత్రువులు కందకము లోనికి కందుకములవలె విసిరి పారవేయబడిరి. అబుల్ హసన్ ఆకుక్కకు బంగారు మెడపట్టీ బంగారుగొలుసు చేయించెను. జరీ కుడుతా తొడిగించెను. పైగా దానినొక సర్దారునిగా చేసి తనవెంటనే నుంచుటకై ఆజ్ఞయిచ్చెను. ద్రోహియగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇబ్రహింఖాను సేనానికి కుక్క విశ్వాసములో శతాంశమైనను లేకపోయెను! భారతదేశములో కుక్కలుకన్న నీచాతినీచులగు దేశద్రోహులు చరిత్రలో అడుగడుగునకు తటస్థించుచుందురు.

మరల ఆలంగీరు రజ్జాఖ్‌తో రహస్యపత్ర వ్యవహారములు నడిచెను. కాని ఆవీరుడు తాను తుదివరకును కర్బలాలో పైగంబరు మనుమలకై ప్రాణములిచ్చిన వారివలె పోరాడితీరుదునని జవాబిచ్చెను.

పరిస్థితులిట్లుండ ౨౭ సెప్టెంబర్ ౧౬౮౭ నా॥ రాత్రి అబ్దుల్లాఖాన్ అనునీచుడు అబుల్‌హాసనుకు ద్రోహియై ఔరంగజేబు లంచములకు గురియై తాను కావలియున్న దిడ్డివాకిలిని తెరచి శత్రుసైన్యమును లోపలికి వదిలెను. అబ్దుర్‌రజ్జాక్ ఈ వార్తవినినవెంటనే పండ్రెండుమందిని మాత్రమే వెంటతీసికొని శత్రువులపైబడెను. ఒకవేయిమందిలో ఎదుటపడినవారిని తునుముచు చాలచేసుకొని పోవుచుండెను. పైభాగమునకుపోయి సైన్యములకూర్చికొని ద్వారములను బంధింప గోరుచుండెను. కాని ఒక్కడు వేయిమందిపై ఏమిచేయగలడు. శరీరమున ౭౦ గాయములు తగిలెను. ఇంకను లోబడకుండెను. తుదకు స్మృతి తప్పి గుఱ్ఱమునుండి గిరునక్రింద పడిపోయెను. ఆలంగీరుకోటను వశపరుచుకొనెను. అబుల్‌హాసన్ తనకాలము సమీపించెనని గుర్తించి జనానాలోనికిపోయి భార్యలందరను కౌగిలించుకొని తన తప్పులన్నియు క్షమింపుమని వేడికొని ప్రశాంతముగా తన సింహాసనముపై కూర్చుని శత్రువుల నెదుర్కొనుటకై నిరీక్షించుచుండెను. శత్రువులు వచ్చుటలో ఆలస్యము చేసినందున తన భోజనముకూడ తెప్పించుకొని సింహాసనముపైననే భుజించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కొన్ని ఘడియలలోనే అతడు ఖైదీయయ్యెను.

అబ్దుల్ రజ్జాఖ్ రెండుదినాలవరకు పడినచోటనే స్మతి తప్పియుండెను. అతనిని తర్వాత గుర్తించి రహల్లాఖాన్ అను నతడు తనయింటికి తీసికొనిపోయి చికిత్స చేయించెను. కొంత కాలమునకు గాయములన్నియు మానిపోయెను.

బహుకాలము వరకు ఔరంగాజేబు అతనిని గౌరవించుచు తన సేనానాయకత్వము వహించుటకై పలుమారు ప్రార్థించెను.

ఇతరసర్దారులును ప్రోద్బలముచేసిరి. తుదకు ఎంతయో నిర్బంధముపై ఆలంగీరుసేవ నంగీకరించెను.

ద్రోహముచేసి గోలకొండ రాజ్యనాశనము నకు కారకుడైన అబ్దుల్లాఖానుకు ప్రతిఫలముగా ఆలంగీరు వానితల నరకించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అభయచందు—నిర్భయచందు.

200 సంవత్సరముల క్రిందట నాసిరుద్దీన్ అను పాదుషా ఢిల్లీరాజ్యము చేయుచుండెను. అతని కాలములోనందు "అర్గళ" అను ఒక చిన్న సంస్థానమును పాలించు గౌతముఁడను రాజు పాదుషాకు కప్పముకట్టుటకు నిరాకరించి తిరుగబడెను. అర్గళరాజును బుద్ధిచెప్పుటకు ఔధ్ సూబేదారును గొప్పసైన్యముతో యుద్ధమునకు పంపెను. కాని అర్గళరాజు విజృంభించి సూబేదారుసైన్యములో ౧౦౦౦౦ సైనికులనుచంపి సూబేదారును పారగొట్టెను.

ఇట్లుండ ఒకనాడు పూర్ణిమా పర్వమగుటచే ఆచారప్రకారము అర్గళరాణికి గంగాస్నాన మవసరమనిపించెను. కాని గంగాతీరము ఔధ్ సూబేదారు వశములోనుండెను. రాజుగారికీ సంగతిచెప్పిన అంగీకరించరని అతనికి తెలుపకయే రాణిగారు కొందరి పరిచారకులతో రాత్రియంతయు నడిచి తెల్లవార గంగాభవానిని దర్శించుకొని అందు స్నానము చేయుచుండెను.

రాణి అందరిస్త్రీలవలెలేదు. వజ్రాలనగలధరించి విలువగల బట్టలు కట్టియుండెను. సంకల్పముచెప్ప బ్రాహ్మలకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

భూరిదానము లిచ్చెను. పరిచారికల నందడి, యీపటాటోప మంతయును జౌధ్ చారులకు వింతగాతోచెను. తమ చాక చక్యము నంతయు వినియోగించి ఆమె అర్గళ రాణి యను సంగతిని గుర్తించిరి. సూబేదారీవార్తను దృఢపరచు కొను టకై తమ కూతుండ్ర నిద్దరను పంపించెను. వారారాణితో ముచ్చట్లు పెట్టుచు మెల్లమెల్లగా రహస్యమునులాగికొని ఆమె అర్గళ రాణియేయని తమతండ్రికెరిగించిరి.

తన పరాభవమునకు ప్రతీకారముచేయ మంచి అవకా శము దొరకెకదాయని సూబేదారు హర్షించి ఆమెనుబంధించి యెత్తుకొనిపోవుటకై స్వయముగా కొందరి భటులను వెంట తీసుకొని అర్గళరాణి స్నానముచేసి పూజలు ముగించుకొని తన రాజధానికి వెళ్ళుటకై సిద్ధమగుచుండగా ఆమెను ముట్టడిం చెను.

ఆనాటి రాజపుత్రస్త్రీలకును ఈనాటి మార్వాడీ స్త్రీ లకును హస్తి మశకాంతర న్యాయము. ఆనాటిస్త్రీలు వీరాంగ నలు, ఈనాటివారు పిరికిపందలు. ఆనాటిస్త్రీలు సాముచేసిన కర్కశ శరీరలు, ఈనాటివారు తిండిసాముచే కాగులవలె పెం చుకొనిన పొట్టలుగలవారు. ఆనాటివారు శక్తిస్వరూపిణులు, ఈనాటివారు రక్ష్యోపాసికలు.

అర్గళరాణి తనచుట్టు భయంకర పఠానులు కత్తులు ఝుళిపించుచు భయపెట్టుచుండినను కించిత్తుకూడ చలించక ఇట్లు పలికెను. "పిరికి పందలైన మీకుసిగ్గైన లేదుకదా! మగ వారితో పోరాడలేక పారివచ్చి ఆడువారిపై అందును, నిస్సహా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యలును, నిరాయుధలును నగువారిపై దర్పముచూప వచ్చిన మీామురములపై ఉమ్మివేయువారులేరా!" సూబేదారుని మాటలు తేనెతెట్టనుండి జోపబడిన తేనెటీగలు కుట్టినట్లుగా శరీరమంతయు మంటలెత్తించెను. సిగ్గుపడుటకు మారుగా క్రుద్ధుడయ్యెను. "దీనినిపట్టుడు! పట్టుడు!" అనిభటుల కాజ్ఞయిచ్చెను. భటులు చకితులై ఆందోళన పడుచుండగా రాణి మరల యిట్లు పలికెను. "నేను రాజపుత్రస్త్రీని. బొందిలో ప్రాణమున్నంత వరకు ఓటమిఎరుగనట్టి జాతికి చేరినదానను. యేమీా! ఇచ్చట రాజపుత్రమాతను, రాజపుత్రసోదరీమణులను గౌరవించు సోదరులెవరైన కలరాలేరా?" ఈమాట లావీర నారీమణి నోటి నుండి వెడలెనో లేదో, ఈసంవాదమునంతయు వెనుకనుండి పరీక్షించుచుండిన అభయచందు, నిర్భయచందు అను సోదరులు తోటాలున చుట్టుమూగియున్న గుంపును చీల్చుకొని ఒర నుండి కత్తులులాగి పఠానులపై పడిరి. వారిద్దరు పఠానులతో యుద్ధము చేయుచుండగా వారి పరిచారకు డొకడు గుఱ్ఱముపై ప్రచండవేగముతో స్వారియగుచు అర్గళరాజుకీవార్త తెలుపుటకుపోయెను. ఈ యిరువురును తమ యనుచరుల సహాయముతో ఘోరముగా పోరుచుండిరి. కొంతసేపటికి వీరి యనుచరులలో కొందరును, నిర్భయచందును చనిపోయిరి. అభయచందున్ను, ముగ్గురునల్గురు అనుచరులును మిగిలియుండిరి. పఠానులు విజృంభించి వారిపైబడి ఇక కొన్ని క్షణములలో రాణి తమవశమగునని యునుల్లాస పడుచుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అట్టిసమయమున అర్గళరాజు స్వయముగా కొంతసిబ్బందితో రణభేరి మ్రోయించుచు పఠానులపైబడెను. పఠానులు దిగ్భ్రాంతులై పారిపోయిరి. రాణీతో సహా, అభయచందుతో సహా అర్గళమునకు రాజుమరలెను. అభయచందుకులములో తక్కువవాడైనను కృతజ్ఞతా సూచకముగా రాజుతన బిడ్డనిచ్చి పెండ్లిచేసి "రావు" బిరుదమునిచ్చి తనరాజ్యములో కొంతభాగము జాగీరుగానిచ్చి గౌరవించెను.

నాసిరుద్దీను పాదుషాకు సూబేదారు చర్యలు తెలిసిన తర్వాత వాని నగౌరవపరచి నౌకరీనుండి తొలగించెను. పెద్ద చిన్నలందరిలో సూబేదారు నైచ్యమును ఖండించని వారు లేకుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గురుగోవిందు.

"సవయ్యా లాఖ్ పర్ చఢావే
జబ్ గురుగోవింద్ కె నాము సునావే"

గురుగోవిందుని కనుసన్నపైననే సవాలక్ష సైన్యము యుద్ధభూములో పడదుముకెడిది. గురుగోవిందుని నామమే శిక్కులకు పంచాక్షరీ మంత్రరాజము. గురుగోవిందుడే శిక్కులకు దశమావతారము. గురుపీఠములు కొంతకాలమైనతర్వాత అదర్శములనుండి పడిపోవుట చారిత్రకముగ కనుగొని కాబోలు తనతర్వాత గురువులుండకుండుటకై నిషేధించి "గురుగ్రంథ సాహెబు" గురుస్థానము వహించునని ఈతుదిగురువు శాసించిపోయెను.

మొదట మొదట శిక్కుమతము ఒక సంస్కారమతముగా హిందూ-ముసల్మానులు ఐక్యతకై ఏర్పడియుండెను. అహింసాప్రాధాన్యత కలదిగా నుండినందున శిక్కులకు ఆదిలో మాంసాహారము నిషిద్ధమైయుండెను.

కాని శిక్కులవెంబడిపడి మొగలుపాదుషాలు చాల ఘోరదురంతములను చేసిరి. ఐదవ గురువగు గురు అర్జునను జహాంగీరు చక్రవర్తి చంపించెను. అతని కుమారుడగు గురు హరగోవిందుని కారాగారములో ౧౨ సంవత్సరములు ఘోరముగా పీడించి బంధించి యుంచెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గురుహరగోవిందు ముక్తుడైనవెంటనే శిక్కులను మో. ధసంఘముగా (Militray Class) మార్చివేసెను. యుద్ధమం దు సాహసికులౌటకై మాంసాహారములు విధిగా శిక్కులంద రికిని విధించెను.

ఔరంగజేబు చక్రవర్తి పరమత హింసలో సంపూర్ణ పరిణతి బొందిన మతావేశపూరితుడు. అతడుహిందువులనేకాక శిక్కులనుకూడ నానావిధముల బాధించెను.

ఈ ఆలంగీరుపాదుషా అనేక శిక్కులను చంపించెను. మతముమార్పించెను. తొమ్మిదవ గురువగు గురుతేగ్ బహాద రదిచూచి చాలావిచారపడెను.

ఒకనాడు కొందరు బ్రాహ్మణులు తమకష్టములను విన్న వించుకొని గురువుగారిని తన్నివారణార్థమై ఏదైన యుపాయ మాలోచించుమని వేడిరి.

"ఇప్పుడొక మహాత్ముని బలిదాన మవసరము" అని గురువువారు సెలవిచ్చిరి. అతని కుమారుడగు గురుగోవిందుడు "మీకన్న మించిన మహాత్ములెవరు" అని పలికెను. కుమారుని మాటలను మెచ్చుకొని వెంటనే గురుతేగ్ బహాదర్ ఢిల్లీకి ప్రయాణమై చక్రవర్తితో నిట్లనెను. "చిల్లరమూకలనుబట్టి వారి మతమును బలవంతముగా మార్చుట గొప్పపనికాదు. నా మతమును మీమతోత్కృష్టతచే మార్చినచో శిక్కులంద రును రేపే తురుకలుకాగలరు"

ఖాజీలెన్ని ప్రయత్నములు చేసినను నిష్ఫలమయ్యెను. తుదకు ఔరంగజేబిట్లనెను "నీవు మహాత్ముడవేని నీమహాత్మ్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముచే నీతల తెగకుండునట్లు కాచుకొనుము." సరే అని గురువుగారొప్పుకొని తనకంఠమందొక కాగితమును తాయెతులో నుంచి కట్టుకొని శిరచ్ఛేదకుని యెదుట నిలబడెను. పాదుషా సూచనచే గురువుగారితల తెగనరుకబడెను. కంఠమందలి తాయెత యెగిరిపడెను. అందలికాగితములో నిట్లు గురువుగారు వ్రాసియుండిరి.

"శిర్ దియా శీర్ నదియా"
"తలయిచ్చితినే
కాని
మతమియ్యలేదు".

చక్రవర్తి గురువుగారితోనుండిన భాయిమణిదాను అనుశిక్కును నెత్తిపై రంపముపెట్టి సగబాలుగా కోయించెను. మరియు భాయిదయాలు అను వానిని సలసల క్రాగుచున్న నూనె కుండములో వేయించి చంపివేచెను.

పదవగురువును, తుదిగురువునుఅగు గురుగోవిందుసింగు ప్రచండుడయ్యెను. అనేక దుర్గములనుకట్టి తన ప్రాబల్యమును పంజాబులో చాలాదూరము వ్యాపింపజేసెను. ఔరంగజేబు గొప్పగొప్ప సైన్యములను పలుమారు గురుగోవిందుపై పంపినను మొగలుసైన్యమేతడవతడవకు ఓడిపోవుచుండెను. తుదకు గురువుగారిపైనవారుఖాన్ సేనానివెంట చాలగొప్పసైన్యమును క్రీ శ. ౧౭౦౧లో చక్రవర్తిపంపించెను. ఈసైన్యముయొక్క ధాకకు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గురుగోవిందుసింగ్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాళజాలక గురుగోవిందుడు ఆనందపూరు దుర్గములో నిలిచి పోయెను. గాని దానినప్పుడే మొగలులు ముట్టడించిరి. గురువు గారి తల్లియు జోరావర్ సింగు ఫతేసింగ్ అను గురుగారి చిన్ని కుమారులతో కోటనుండి తప్పించుకొని సర్ హిందుకు పోవు చుండగా మొగలులచే పట్టుకొనబడెను.

సర్ హింద్ సూబాకు సూబేదారైన వజీరుఖాన్ అను వానికిని ఈబాలురకును నిట్లు సంభాషణము జరిగెను.
"మిమ్ములను వదలిపెట్టిన ఏమిచేయుదురు.
"ఏమిచేయుదుమా నీతోనే యుద్ధముచేయుదుము."
"మీరు ఓడిపోయినట్లైతే"
"మరల సైన్యమును సమకూర్చుకొని నీపైవత్తుము".
సూబేదారు ఈమాటలువిని అదరిపడి కోపఘూర్ణితుడై "ఉలెమా"లతో ఆలోచించి, "ఓకీ మీరు మా ఇస్లామును స్వీకరించి పవిత్రులుకండు లేకున్న మీగతి చాలఘోరముగా పరిణమించును"అని పలికెను. బాలురు నిర్భయముగా, గంభీర ముగా నిరాకరించిరి. ఒకగోడలో వీరిని నిలిపి రాళ్లు పేర్చుచు పోయిరి. కంఠము వరకు పూడ్చిరి. "ఇప్పుడైనను మీప్రాణము లను రక్షించుకొనుటకై మామతమును స్వీకరించుడు" అని సూబేదారు హెచ్చరించెను.

"లేదులేదు. ముమ్మాటికి స్వీకరించుటలేదు" అని ఏక వాక్యముగా ఆవీరబాలురిరువురును పలికిరి. గోడపూర్తిగా

—

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిట్టించి వారికి సమాధికల్పించిరి. అచ్చట గురుగోవిందుసింగు ఆనందపురమునుండి తప్పించుకొని "మఖోవాల్" అనుకోటలో చేరికొనెను. అచ్చటికిని మొగలుసేనలువచ్చి చుట్టుకొనెను. కోటలో భోజన సామగ్రి క్రమక్రమముగా ముగిసిపోయెను. ఒకనాటిరాత్రి నిశ్శబ్దముగా గురువుగారును, ౪౦మంది అనుచరులునుకోటనుండి తిన్నగాజారుకొని "చాంకౌరు" కోటదిక్కు నడిచిరి. కానివారిజాడలు మొగలులు పసిబట్టి వెన్నాడి చుట్టుముట్టిరి. చాంకౌరుకోట సమీపములోనే అతిభయంకర యుద్ధము జరిగెను. వీరు ౪౦మంది మాత్రమే. శత్రువులా వందలకొలది. గురుగోవిందుగారి వెంబడి వారిమరి యిద్దరుకుమారులు అజిత్ సింగు, జుజ్జూర్ సింగు అనువారుయుండిరి. తుదివరకును యుద్ధముచేయుచు అనేక శత్రువుల తునుమాడి పలుగాయములచే తంత్రిడిచూచుచుండగనే వీరమరణ మొందిరి. మొగలులు బొబ్బలిడుచు తమపై బడగా మొగల్ సేనాని యగు నహర్ ఖాను శిరమును ఒక్కటే వ్రేటుతో గురుగోవిందునరకివైచెను. రెండవసేనానియగు ఖాజామహమ్మదును తీవ్రముగా గాయపరిచెను.

ఇప్పటికి గురుగోవిందువెంట నుండినవారిలో అయిదుగురే మిగిలినవారైరి. తమసేనానుల యవస్థనుచూచి దిగ్భ్రమచెందిన మొగలులనుండి దులుపుకొని యీ అయిదుగురును చండవేగముతో "చాంకౌరు" కోటలో చేరుకొనిరి. మొగలు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సైన్యములన్నియు వచ్చి ఆకోటనుగూడ ముట్టడించెను. కాని అచ్చటినుండి గురుగోవిందుడును, మిగిలినఅయిదుగురును మారువేషములు వేసుకొని తప్పించుకొనిపోయిరి. ఇట్లెంకను బహుకష్టములకులోనై గురువుగారు "ముక్తేశ్వరమును" చేరి తన రాకను శిక్కులకు బంపిరి. కొలది దినములలో ౨౦౦౦౦ మంది శిక్కు యోధులు గురువుగారిచరణ సేవకొవచ్చి చేరిరి. సర్‌హింద్ సూబేదారు ఇతని యుద్ధప్రయత్నముల యాథార్థ్యము విని ప్రబలసైన్యముతో వచ్చి తాకెను. ఈయుద్ధములో మొగలులు సంపూర్ణముగాపరాజయ మొందిరి. తమ మతరక్షణార్థము గురువుగారు ఆయుద్ధస్థలములో నొక గొప్పచెరువును నిర్మింపజేసి దానికి "ముక్తేశ్వరము" అని నామకరణము చేసిరి.

ఈయుద్ధానంతరము మొగలులు శిక్కులజోలికి పోవుటయే మానుకొనిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బలభద్రుడు.

ధీరపూజ్య వీరాగ్రేసరుని దివ్యచరిత్ర ౧౨౦ఏండ్లక్రిందటిది. రంగము నేపాళదేశము. శత్రువులు శతఘ్నికాయుక్తులును, దేశీయ ద్రోహిరాజ సహాయయుక్తులును, అపార సైన్యద్రవ్యలక్ష్మీకటాక్షలాలితులును అగు—బ్రిటిషువారు.

హేస్టింగ్సు గవర్నరుజనరలు క్రీ. శ. ౧౮౧౩ఆఖరులో హిందుస్థానమునకు దయచేసెను. వచ్చుటతోడనే నేపాళరాజ్యముపై దృష్టిసారించెను. ఏదోవిధముగా నేపాళమహారాజుతో తగవులు కల్పించుకొని యుద్ధప్రకటనముచేసెను. నూతన మారణ యంత్రయుక్తమగు ౩౦,౦౦౦ సైన్యమును ౬౦ తోపులును పంపెను. నేపాళమువారివద్ద ౧౨౦౦౦ సైన్యమేయుండెను. తోపులులేవు. యుద్ధసామగ్రికూడ సరిగాలేదు. దేశమంతయు పర్వతప్రాంతము సరియగు బాటలులేవు. కొండరాళ్ళే ముఖ్యమగు ఆయుధములు. అయినను అవేవారిని రక్షించినవి.

గిల్లెస్పీ సేనాని గొప్పసైన్యముతో డేరాడూనునుండి నేపాలుప్రవేశించెను. సరిహద్దులోనే బలభద్రుడు అను నేపాళ సేనా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ని ౬౦౦ గూర్ఖాలతో మాత్రమే స్వదేశ సంరక్షణము చేయు టకు సంసిద్ధుడయ్యెను. ఈగొప్ప ఇంగ్లీషు సైన్యముతో పోరాడుట కష్టమని తన "కలంగా" కోటలో నిలిచిపోయెను. బ్రిటిషు సేనాని అతనికిట్లు వార్త పంపెను. "తత్క్షణమే మాకు లోపడుము. లేకున్న నీకు సర్వనాశనమే ప్రాప్తించును." బలభద్రుడు తనజన్మములో ఓటమి నెరిగినవాడు కాడు. పిరికితనము ఒక వెంట్రుకలోనైన కానరాదు. మృత్యువునకు వెరచు స్వభావము ఎన్నడునులేనట్టివాడు. అట్టివానివలన ఏమి ప్రత్యుత్తరము దొరుకును?

"యుద్ధరంగములోనే నీకు సరియగు సమాధానము దొరుకగలదు."

అని సూత్రప్రాయముగా ప్రతివార్త నంపెను. బ్రిటిషు వారికి అతని బిరుసుదనముపై కోప మినుమడించెను. కోటను నాలుగుదిక్కుల ముట్టడించిరి. ఫిరంగులు ఘోరముగా ప్రయోగింపబడెను. కోటగోడలు కూలిపడ జొచ్చెను. కోటలోనివారు కొందరుచచ్చిరి. ౬౦౦ నుండి ౨౦౦ మంది అయిరి. అయినను బలభద్రుడు క్షణక్షణమున వీరభద్రుడగుచువచ్చెను.

గిల్లీస్పీ సేనానికి వీరిపట్టుదలపై ఆగ్రహము కలిగెను. కోటగోడల నెగబ్రాకుటకై సైన్యమును ప్రోత్సహించెను. ఈప్ర

7

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యత్నములో కోటనుండి వెడలిన ఒక తుపాకీగుండు గిల్లిస్పీ ఎదనుచీల్చుకొని వీపున వెడలివచ్చెను. వెంటనే అతడు గిజగిజ తన్నుకొని చచ్చిపడెను. "కర్నల్ మాబే" సేనానియయ్యెను. మరింతతీవ్రముగా ముట్టడిసాగించెను. గూర్ఖాలలో స్త్రీలుకూడ నుండిరి. వారు శక్తి రూపిణులై కొండగుండ్లను బ్రిటిషుసేనపై దొర్లించుచు, బ్రిటిషువారి తుపాకీగుండ్లకు గురియై సూర్యమండలము భేదించుకొని పోవుచుండిరి. "మాబే" దొరకు విస్మయమయ్యెను. నెలదినములైనను కోట వశము కాకపోయెను. సుమారు ౧౦౦౦ సైనికులు హతమైరి. కోటను సమీపించుట యముని చేరుకొనుటయే! "ఈయున్నతమైన కోటలో త్రాగుటకై నీళ్ళెక్కడివి?" అను నాలోచన బ్రిటిషు సేనానికి స్ఫురించెను. వెంటనే "నాలాపానీ" అను కొండకాలువనుండియే కోటలోనివారికి నీరు దొరుకుచుండినట్లు కనుగొనబడెను. ఆకాలువకు అడ్డముగా కట్టకట్టి నీటినాపివైచిరి. బలభద్రుని సైన్యమునకు భోజన పదార్థములు మొదలే తక్కువైయుండెను. ఇప్పుడు నీరుకూడ బొత్తిగా లేకపోయెను. ౨౦౦ మందిలో ఇప్పుడు ౭౦ మంది మాత్రమే మిగిలియుండిరి. అప్పుడును బలభద్రుడు శత్రుశరణు జొచ్చుట నిరాకరించెను. తుదకు ఒకనాడు బ్రిటిషు వారు తోపులతో కాల్చికాల్చి కొన్ని నిమిషాలకై విరమించి యుండిరి. ఆక్షణములో వారికంటికొక యపూర్వదృశ్య మగు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పడెను. తటాలున కోటయొక్క లోహద్వారములను తెరచి
వైచి బలభద్రుడు తనమిగిలిన ౯౦ మంది భటులతో ఒకహస్త
మందు కృపాణము, ఒకహస్తమందు తుపాకి, తలపాగలలో
చక్రమున్ను ధరించి, "హరహరమహాదేవ్" అని భీకరముగా
గర్జించి మెరుపు మెరసినట్లు బ్రిటిషుసైన్యము కన్నులకు మిరు
మిట్లు గొలుపుచు వారిపైబడి, సైన్యదళముల చీల్చి, చెండి,
చంపి, చెదరగొట్టుచు ఒక్కరుకూడ చావకుండగా శత్రుసైన్య
మును ఒకదిక్కునుండి యింకొకదిక్కువరకు భేదించుకొనుచు
అవతలికిపోయి అందరుచూచుచుండగనే పవిత్ర "నాలాపానీ"
ఝరిలో తమయొండిన కంఠములను తడుపుకొనుచు కడుపార
తాగి, ఖడ్గముల లీలావిలాసముగా త్రిప్పుచు దాటుకొని
వెళ్ళిరి.

ఇంగ్లీషువారు అయినదేమో అయినదని కోటను గాం
ర్యముతో ప్రవేశించి పట్టుకొనిరి. కోటలో వారికి స్త్రీల శవ
ములు, గాయములతో చచ్చిన వీరులశవములు లభించినవి.
కోటను నేలమట్టము చేయుటలో తమ కసినంతయు తీర్చు
కొనిరి.

నేటికిని డేరాడూన్ సమీపమందలి నిశ్శబ్దారణ్యముల
లో, "రేచ్ పనా" నదీతీరమున "మాయొక్క వీరశత్రువగు
బలభద్రసింహుని జ్ఞాపకార్థము" అని చిన్న చిహ్నము ఇంగ్లీ
షు ప్రభుత్వముచేత నిర్మింపబడినది. [illegible]

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanesi
Acc. No. ....

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

"ధర్మపోలీ"లో లియొనిదాసు జగద్విఖ్యాతిపొందెను. ఆతనిని మించిన బలభద్రుని ఎవ్వరును ఎరుగరు." అని మోతీలాల్ ఘోషుగారు ౩౮ ఏండ్లక్రిందట వ్రాసినవాక్యములు ఇప్పుడుకూడ సత్యమే! విద్యావంతులలోనైనను ఇండియనులెందరు ఈ అభినవభీముని ఎరుగుదురు? ఏహిందూదేశ చరిత్రలోనైన విద్యార్థుల కీకథ యెవ్వరైన వ్రాసి చదివించిరా? తుదకు హిందువులలోనైన ఎందరెరుగుదురీ హిందూ వీరాతిపీరుని దివ్య చరిత్రము?

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సోమనాద్రి.

ప్రతిభ కృష్ణా తుంగభద్రారిక్షమా
మండలిని బ్రోచె సామ్రాజ్యమహిమ
కందనూల్ముఖ్య దుర్గముల దేశములెల్ల
దేశముఖ్యైక ప్రతిష్ఠనేలె
గురుభూసురాదుల కురుభూమి రాజ్యాదు
లొసగెను బ్రీతి విధ్యుక్తరీతి
యవన ముఖ్యమహీశ నివహంబుల జయించి
కప్పముల్ గొనియె విక్రమనిరూఢి
గీ. ఆత్మరాజ్యంబు "కేశవా" యత్తముగను
జేసి హరిగృహ మార్జన సేచనాది
నిఖిల కైంకర్యములను తానె ఘటించె
శౌర! పెదసోమవిభుడు ప్రహ్లాదనిభుడు!

—కణాదము పెద్దన

అధ్యాత్మరామాయణము.

"అవిజ", "దరూరు" లకాదిగా దేశాయి
నాడగౌడ మహోన్నతి దనర్చి
మించివైరులను భంజించి "కందనవోలు"
"బనగానపల్య" "హోబలము" పరికట

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మగు "శిసువళ్ల" "సంద్యాల" "సిద్దాపుర"
మను పరగణలెల్ల నాక్రమించి
ధీరుఁడై లోకదుర్వార తేజమున "యా
దవుని" రాజ్యమున కాధ్యక్షుఁడగుచు
గీ॥ నాడగౌడు దేశాయి సర్నాడగౌడు
తానమై దోర్బలోగ్ర ప్రతాపదావ
వహ్నులను మ్లేచ్ఛకానన వ్రజముఁ దేర్చి
సోమనృప మహాళివిలసిల్లె ధామమహాళి.

—వీర రాఘవాచార్యులు

భారతోద్యోగపర్వము.

సోమనాద్రికి పెద్దసోమ భూపాలుడని నామాంతరము కలదు. ఇతనికిపూర్వము గద్వాల నగరము ఏర్పడియుండ లేదు. గద్వాలకు ఆమడ దూరమున నున్న రాజవోలులోను, జోరవెల్లిలోను గద్వాల పూర్వపురాజులు రాజచిహ్నములతో అధికారము చేయుచుండిరి. సోమనాద్రి ౨౦౦ సంవత్సరముల క్రిందటివాడు. గద్వాల పంచాంగకర్తలు తమపంచాంగములలో ఇతరశకములతో పాటు నేటికిని సోమనాద్రి శకమును గుణించుచు వచ్చుచున్నారు. సోమన్నతండ్రిపేరు పెద్దారెడ్డి. సోమన్న తల్లిపేరు బక్కమ్మ. ఆమె ఇప్పుడు గద్వాలకు రెండు పరువుల దూరములోనున్న పూడూరు గ్రామము రెడ్డికూతురు, సోమన్న భార్యపేరులింగమ్మ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అతఁడు పూడూరును తనరాజధానిగా చేసికొని కొంత కాలము పరిపాలించెను. నేఁటిగద్వాలనగర మాకాలములో అరణ్యప్రాయముగా నుండెను. సోమనాద్రి వేటకై యాప్రాంతము కృష్ణానదీ సమీపమందుంటచే, తనరాజధానికి అనుకూలస్థలమని యెంచి ఆచోటనే కోటకట్టుటకు ప్రారంభించెను. కాని ప్రారంభముననే యొకవిషయము అడ్డువచ్చెను. ఆకాలపు నిజామయిన నాసిరుద్దౌలాకు అప్పుడును గద్వాలకు సమీపమందుండు ఉప్పేడు కోటకు అధిపతియునగు సయ్యద్ దావూద్ మియా అనునతఁడు గద్వాల స్థలము తనదనియు, కోటకట్టరాదనియు ఆక్షేపించెను. కార్యసాధకుఁడగు సోమన్న కోటగట్టిన పిమ్మట ఉప్పేడు సయ్యదుకు కప్పమిత్తునని ఒప్పించి అచిరకాలములోనే కోటను ముగించి దానిని నగరముగామార్చి సైన్యము సమకూర్చికొని కయ్యమునకు సిద్ధమయ్యెను. సయ్యదు ఆగ్రహోదగ్రుఁడై సోమనాద్రిపై యుద్ధము ప్రకటించెను. గద్వాలకును, రాయచూరునకును మధ్యప్రదేశమందు "అరగిద్ద" యను స్థలమువద్ద ఉభయసైన్యములు వచ్చిచేరెను. సయ్యదు సహాయార్థము రాయచూరునవాబగు బసరుజంగున్ను, ఆలంపూరు తాలూకాలో చేరిన ప్రాగటూరు కోటకధిపతియగు ఇదురుసాబున్ను తమతమ సైన్యములతో వచ్చిరి. ఉభయపక్షములవారికిని సంకులసమరము జరిగెను. సోమనాద్రి స్వయముగా కొంతసైన్యమును దీసికొని రాయచూరు నవాబు పై

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బడెను. కొంతకాలము ధైర్యముతో పోరాడి బసరుజంగు సైన్యము ధైర్యము కోలుపోయి వెనుదీయజొచ్చెను. సిపాయీల సంచలనము చూచి బసర్ జంగు రాయచూరు దిక్కుతిరిగి చండవేగముతో పారిపోయెను. ఇంకొకప్రక్క ప్రాగుటూరు నవాబు బుద్ధిదెచ్చుకొని యెప్పుడో పలాయనమొనర్చెను. ఇక మిగిలినది సయ్యద్ దాపూద్ మియా మాత్రమే. అతడును తన ఉప్పేదుమార్గమును పట్టెను. సయ్యదు గజముపై స్వారి చేయుచుండెను. సోమనాద్రి తన గుర్రమును దానిపైకి బరికొల్పెను. సయ్యదు భీతాత్ముడై శరణువేడి ఇకముందెన్నటికిని సోమనాద్రి జోలికి రానని ప్రాధేయపడి ప్రాణముల గాచుకొనెను. కాని తనయుద్ధచిహ్నములగు నగారా, పచ్చజండాను, ఏనుగును, ఇచ్చుకొనవలసినవాడయ్యెను.

మరునాడు ప్రాతఃకాలమున సయ్యదు తనకోటపై కెక్కి గద్వాలదిక్కు చూడగా తనపచ్చఝండా కనబడెను. కడుపులో మసిబోసినట్లయ్యెను. తనపల్లకీని సిద్ధము చేయించి హైద్రాబాదు నగరమును చేరికొని నిజాముతో తన దైన్యస్థితినంతయు చెప్పుకొనెను. నిజా మెన్నియో విధముల వారింపజూచెను కాని సయ్యదు తాను పట్టినపట్టు వదలకపోయెను. యుద్ధము తప్పదయ్యెను. నిజాము ప్రబలసైన్యముతో బయలుదేరెను. పూర్వము పరాభూతుడైన రాయచూరు నవాబున్ను, కాలికి బుద్ధిచెప్పియుండిన ఇమామసాబున్ను, తమనూత్న పరా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హైందవ ధర్మపాలీలు

సోమనాద్రి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

క్రమముల పరీక్షించుకొనదలచిన గుత్తి దుర్గాధిపతియగు టీకుసుల్తానున్ను, కర్నూలు నవాబగు దావూద్ ఖానున్ను నిజాము సహాయార్థము సేనలతో వచ్చిచేరిరి. యుద్ధరంగము కర్నూలునకు పరువుదూరములో తుంగభద్రా తీరముననున్న నిడుదునూరను గ్రామము. తుంగభద్రకు దక్షిణతీరముననుండు నీనిడుదునూరున నిజాము సైన్యమున్ను, తుంగభద్ర కుత్తర తీరముననున్న కలుగోట్లయను గ్రామమున సోమనాద్రి సైన్యమున్ను విడిసెను. ఈ రెండు గ్రామములందు నేటికిని ఆనాటియుద్ధ చిహ్నములగు తాత్కాలి కాపు బురుజులున్ను, మిట్టలున్ను కానబడును.

సోమనాద్రిది ఆరడుగుల ఎత్తుగల గంభీర విగ్రహము. నల్లని కర్కశకాయుడు, సాముచే కండలుతిరిగిన దీర్ఘబాహువులు కలవాడు. ఆప్తులకు గంభీరుడును, శత్రులకు ప్రళయ రుద్రమూర్తియు నైనవాడు. అతని ప్రత్యేకవాహనము ఒకగొప్ప తెల్లనిగుర్రము. దానిపై స్వారిచేయుచు అతడు యుద్ధము చేయ మొదలిడిన అజేయుడై యుండెడివాడు. సోమనాద్రియే మొదట తుంగభద్రనుదాటి తెల్లవారకముందే నిజాము సైన్యముపై బడెను. శత్రుసైన్యములో చాలమంది సాయంకాలము వరకు హతమైరి. చీకటి పడినతోడనే సోమన్న తన సైన్యమును మరల్చి నదనిదాటి కలుగోట్లను చేరుకొని విశ్రమిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చెను. నిజాముదర్బారుచేసెను. "సోమనాద్రిని వంచుటెట్లు?" అనునదే అందరను ఆందోళనపరచిన ప్రశ్న. అందొకసర్దారిట్లనెను. "సోమనాద్రి శక్తియంతయు అతని గుర్రమందే యున్నది. దాని నపహరించినగాని సోమన్న వశముకాడు". ఆ గుర్రమును నపహరించుటెట్లు అని ఆలోచించి నిజాంగారు ఇట్లు తన సైన్యములో ప్రకటన గావించెను, "ఎవ్వడు సోమనాద్రి గుర్రమును తెల్లవారులోపల తేగలడో వానికొక జాగీరు నిత్తును." తెలిసి తెలిసి యమునిబారి నెవడు పడగోరును? తుదకొక సైను సిద్ధమయ్యెను. నడుములో కళ్ళెమును బిగించి ఒంటిగా బాటపట్టెను. వాడుబయిలుదేరిన కాలము మంచిది. సోమనాద్రి గుర్రమువద్ది కావలివాండ్రు పగలంతయు అలసి సొలసి గుర్రుపెట్టి నిద్రించుచుండిరి. చప్పుడుకాకుండ గుర్రమునకు తన కళ్ళెము తగిలించి పాగానుండి దానిని తప్పించి స్వారియై తన వచ్చినబాట పట్టెను. నిజాంగారికి పట్టరాని ఆనందముకలిగెను. వెంటనే ఆసైనుకొక బంగారు కడియము ఇనాముగా నిచ్చెను.

భల్లున తెల్లవారెను. ఇట సోమన్న భూపాలుని సైన్యములో రాజుగారి గుర్రము లేకుండుటవలన సంతాప మతిశయించెను. గుర్రములేకుండుట తన దక్షిణహస్తము పడిపోవుటగా సోమభూపాలునికి తోచెను. ఆనాడంతయు మెటులో యుద్ధము జరిగెను. తుదకు సాయంకాలమగుట ఉభయసైన్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ములు యుద్ధము చాలించెను. సోమనాద్రి యారాత్రి తనవా రితో సమాలోచనచేసి యిట్లుప్రకటించెను, "నాగురము రేపు తెల్లవారువర కెవ్వడు తేగలడో వానికి నాగుర్రము ఒక దినమంతయు నెంతభూమి తిరుగునో అంతభూమి శాశ్వతముగా ఇనాముగా నివ్వగలను."

గద్వాలకు పదిమైళ్ళ దూరములో "బొచ్చెంగన్నపల్లె" అను గ్రామముకలదు. ఆగ్రామమునుండి యొకబోయ సర్దారు "హనుమప్పనాయుడు" అనువాడు యుద్ధమునకు వచ్చియుం డెను. అతడు వెనుకముందు లాలోచింపక ముందునకువచ్చి సం సిద్ధుడయ్యెను. జొన్నచొప్పను ఒకమోపుగా కట్టి నెత్తిన బె ట్టుకొని నిజాము డేరాలను సమీపించెను. ఒకసిపాయి అతనిని జూచి "అరేయ్, ఆమోపు యెంతకిస్తావు" అని విచారించెను. "సీపాయ్‌సాబ్, దండుఇక్కడ విడిసి నప్పటినుండి మేతకరువైం ది. చుట్టు ఆమడదూరం ఎక్కడా ఒక దంటుపుల్ల దొరుకదు. ఈ మోపుకు అయిదురూపాయిలు యిప్పిస్తేనేకాని యియ్యను" అని హనుమప్పనాయుడు ప్రత్యుత్తరమిచ్చెను. "అరే, దీవా నా, అందరూ అర్ధరూపాయికేయిస్తే నీవు అయిదూ సెప్తావ్ జావ్!" అని వికటంగా నవ్వుతూ సీపాయి వెళ్ళిపోయెను. వచ్చి న సీపాయీ లందరితోను ఇదే సంభాషణ. హనుమప్పకు గు ర్రములపైననేకన్ను. పోగాపోగా నొకప్రత్యేక స్థలములో సో మనాద్రి గుర్రమును గట్టి యున్నది చూచెను. గుర్రముకూడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హనుమప్పనాయునిచూచి గుర్తించి సకిలించెను. గుర్రమువద్ది జవానులు హనుమప్పను ఎగాదిగ జూచిరి. దాని కండ్లలోని కాంతిని, నిక్కించినచెవులను, భూమిని తట్టుచుండిన ముంగాళ్లను, తత్తరపాటుచూపు శిరఃకంపమునుచూచి ఇట్లుమాట్లాడు కొనుచుండిరి. అరేభాయ్ ఇదీ ఘోడా రేగటిసీమలో దంటు పుల్లలు తిన్నట్టిది. అందుకోసమే చొప్పనుచూని యికిలిస్తుంది. ఠీక్ ఠీక్ అని యందరును ఈయభిప్రాయమును ఏకగ్రీవముగా నామోదించిరి. చొప్పబేరము జరిగెను. హనుమప్ప ఒక్క రూపాయ అనెను చొప్పమోపుదించెను. సీపాయి లోకనితో ఖరీదిప్పించునుని చెప్పివెడలిపోయెను. కొంతసేపటికివాడు హనుమప్పకు ఖరీదిచ్చి వెడలిపోయెను. మరికొంతవడి కొకడువచ్చి నీవెవరు అనివిచారించగా "అయ్యాబీదవాన్ని వచ్చిగంటసేపాయె, ఎవరోఒకసాయెబుఃగుర్య చొప్పఖరీదు తెస్తానని అట్లేపోయినాడు. మీరన్నా యిప్పించండి" అని దీనముగా బలికెను. వాడుపలుకకుండా తనదారిపట్టెను. ఇంతలో అటునిటుచూచి చుట్టును యెవ్వరులేనిది గమనించి గుర్రము పాగాలో మూలనున్న గడ్డికుప్ప తనపైవైచికొని అందు వెల్లకిల చేతులుచాచి పరుండెను. నెమ్మదిగా మేయుచుండిన గుర్రము నాయుని గానక తన్నుకొనుచు కాళ్లనుగట్టిన గూటము నూడబెరికెను. వెంటనే యొకసీపాయి వచ్చి గూటమును గడ్డిపై మోపి భూమిలో పాతదొడగెను. ఆగడ్డిక్రింద హనుమప్ప తనచేతుల చాచి పరుండి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండెను. గూటము నాతని యరచేతిపై మోవబడెను. మీద మీద దెబ్బ వేయుచుండగా అరచేతిని చీల్చుకొని ఆగూటము భూమిలో గట్టిగా పాతుకొనెను. హనుమప్ప కదలక మెదలక యుండెను. ఎంతనొప్పిగలిగినను, ప్రాణములు పైననే లేచిపో వునట్లుండినను తనస్వామికార్యమును తలచుకొని నిగ్రహించి కొనియుండెను. నడిరేయియయ్యెను. సీపాయీలందరు నిద్రిం చియుండిరి. డేరాలన్నియు మాటు మణిగియుండెను. తిన్నగా తనపై గడ్డిని ప్రక్కకుదోసి హనుమప్ప లేచికూర్చునెను, కుడి చేయి కదలించుటకు వీలులేకపోయెను. గూటముకూడ కదలక పోయెను. ఎడమచేతతననడుములోనిచురికను లాగి ఒక్కవ్రేటున కుడిచేయి నరుకుకొనెను. మూర్ఛితుడయ్యెను. మరల సేదదేరి రక్తప్రవాహముతోనుండు మొండిచేతిని తలపాగాతోచుట్టి, గుఱ్ఱమును తీసుకొని స్వారియై డేరాలుదాటెను. అక్కడక్కడ నిద్రించు సీపాయీలు తలలెత్తిచూచిరి. నిజాముసైన్యము లో విరామములేక గుఱ్ఱములను ఏటికి నీరుద్రాపుటకై తీసికొ నిపోయి వచ్చుట పరిపాటియగుటచే ఏసైసో గుఱ్ఱమును ఏటికి తీసుకొని పోవుచున్నాడని భ్రమించి మరలనిద్రించిరి. అరగంట లో హానుమప్ప సోమనాద్రియెదుట గుఱ్ఱముతోసహా హాజర య్యెను. రాజుగారిని నిద్రనుండిలేపి యెడమచేత సలాముచేసి నిలబడెను. రాజు కోపముతో కన్నెఱ్ఱచేసెను. హనుమప్ప తన మొండిచేతిని చూపించెను. రాజుగారు కారణమడుగగా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జరిగినదంతయు చెప్పెను. రాజాశ్చర్య చకితుడయ్యెను. నాయిని కౌగిలించి సన్మానించెను. అప్పుడే యొకదానశాసనము వ్రాసియిచ్చెను. యుద్ధానంతరము తనవాగ్దత్త ప్రకారము గుర్రపు ఒకదినముతిరిగినంతభూమి హనుమప్పనాయునికి ఇనాము గా నిచ్చెను. నేటికిని బొచ్చెంగన్న పల్లెలో హనుమప్ప సంతతి వారు ఆభూముల ననుభవించుచున్నారు. తమకాభూములు చాలినవేకాక అందులోమరల తామున్న ఇతరుల కినాము గా కొంతభాగమిచ్చియున్నారు.

సోమభూపాలుని యుత్సాహముప్పొంగెను. ప్రాతఃకాలమున ఆతనిదండు అంతయు వికాసముతోనుండెను. అట నిజాము సైన్యము సమీపించుకొలది అతని జయభేరియొక్క భయంకర ధ్వానములు స్ఫుటమగుకొలది ప్రతిపక్షసైన్యములోని ప్రతివానియెదలో దడదడహెచ్చయ్యెను. సోమనాద్రిసైన్యము దావానలమువలె నిజాంసైన్యము చుట్టుకొనెను. యుద్ధము భయంకరరూపముదాల్చెను. ఆనాటియుద్ధములో ప్రాగటూరు, బల్లారి, ఆదోని నవాబులు పాలికలని కాహతులైరి. సాయంకాలము సమీపించువరకు కర్నూలుకోటవరకు నిజాము సైన్యములు తరుమబడెను. సోమనాద్రియు కొలదిమంది భటులతోనే ఆసైన్యమును వెన్నంటిలోపల ప్రవేశించెను. అంతలో కోటతలుపులు బంధింపబడెను. సోమనాద్రిలోపల అతని సైన్యము వెలుపల. గద్వాల సర్దారులకు భయముకలిగెను. కో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

టను పగులజీల్ప బహుప్రయత్నములు జేసిరి. అంతయు నిష్ఫల మయ్యెను. తెల్లవారెను. కోటలోపలి వార్తలేమియు తెలియకపోయెను. గద్వాల సర్దారులు తమయేలిక చచ్చెనేమో యని నిశ్చయించి గద్వాలలో లింగమ్మ రాణీకి తాము తిరిగి వత్తుమని వార్త పంపిరి. ఆపీకనారి వారికి ప్రత్యుత్తరముగా కొన్ని గాజులు, చీరలు, పసుపుకుంకుమ పంపెను. గద్వాల సర్దారులకు క్రోధము, సిగ్గును కలిగెను. ద్విగుణీకృత ప్రయత్నము తో కోటపైబడి ద్వారములు పగులజీల్చిరి. సోమనాద్రియు కోటలోపల తన కొలదిమంది యనుచరులతోనే రాత్రియంత యు మరుదివసమంతయు ఘోరముగా పోరాడుచు అనేక శత్రువులను నరుకుచు ప్రాణములపై ఆశ వదులుకొని యుద్ధము చేయుచుండెను. తనయనుచరులలో చాలమంది హతమైరి. తానును గాయము లొందియుండెను. తుదకు కోటతలుపులు పగులగొట్టబడగా బయటబడి తనసైన్యముతో తన గుడారములు చేరుకొనెను.

నిజాంసైన్యములో అలజడి హెచ్చిపోయెను. పదికేదు మందితోడనే సోమనాద్రి కోటలో అల్లకల్లోము నొనర్చి తప్పించుకొనిపోయెను. రేపు తెల్లవార ఇంకేమిచేయనున్నాడో? చావగా మిగిలిన గుత్తి రాయచూరు నవాబులు యుద్ధవిముఖులైరి. సోమనాద్రితో సంధిగావించుకొనుడని నిజాము గారికి మంత్రాలోచన చెప్పిరి. యుద్ధమునకు కారణభూతుడైన ఉప్పేడు నయ్యదు ఏమియుతోచనివాడై తూష్ణీంభావము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వహించియుండెను. నిజాంగారు మరునాడుదయముననే యొక రాయబారినంపి సంధికోరెను. సోమనాద్రియు అంగీకరించెను. యుద్ధ పరిణామముగా కర్నూలులోని కొండారెడ్డి బురుజుననుండు "యెల్లమ్మఫిరంగీ"యను చాలాగొప్ప ఫిరంగీని గోనబుద్ధారెడ్డిచే చేయింపబడినవని ప్రతీతిగలిగి రాయచూరు నవాబు వశమందుండిన "రామ", "లక్ష్మణ" అను పేరులుగల రెండు ఫిరంగీలను సోమనాద్రి తీసికొనెను. కర్నూలులో కొంతభాగము సోమనాద్రికియ్యబడెను. ఈప్రకారము సంధిగావించుకొని సోమభూపాలుడు విజయోత్సాహముతో తనరాజధానికి మరలెను.

సంపూర్ణము

JAGADGURU VISHWARADHYA
JNA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. ......5464......

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఆంధ్ర ఇన్సూరెన్సుకంపెనీ, లిమిటెడ్.

హెడ్డాఫీసు:- మచిలీపట్టణము,

భీమాచేయుట ప్రతిమానవుని విధి! ఎందుకన జీవమున కెట్లు ప్రాణవాయువవసరమో అట్లే మానవునికి ఆర్థికస్వాతంత్రము.

అట్టి

ఆర్థిక స్వాతంత్రమును ఆంధ్ర "భీమాపట్టా"యొసగును.

కావున

ఆంధ్రలో ఆలసింపక తడబడక భీమాచేసిన తమ భార్య బిడ్డల భావిజీవిత సౌఖ్యమును, తమ వృద్ధాప్యములో నిర్విచార జీవమును బడయుదురు.

'ఆంధ్ర'

దినదినాభివృద్ధిగాంచుచు ప్రజల నమ్మకమును, స్థిరత్వమును, పెంపొందించుకొనుచున్నదను సంగతి యీ గ్రంథకర్తగారి ప్రశంసయే తెలుపు చున్నది.

ప్రశంస. "ఆంధ్ర ఇన్సూరెన్సుకంపెనీ ఆంధ్రులచే స్థాపింప బడిన భీమా కంపెనీలలోకెల్ల మొట్టమొదిటిది. తన యీ స్వల్పజీవితములోనే చేసిన వ్యాపారమువల్ల భారతీయ భీమా కంపెనీలలో ప్రాముఖ్యత గడించినది. ఇట్టి యీ సంస్థను ప్రోత్సహించ వలసినదిగ సోదర, సోదరీ మణులనుకోరుచున్నాను.

ఇట్లు

(సం) సురవరము ప్రతాపరెడ్డి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గణపతి భవన్.

బ్రాహ్మణ భోజన, కాఫీ హొటల్.

ఆబిద్‌రోడ్, హైద్రాబాదు—దక్కన్.

ఇందు రుచికరములగు తినుపదార్థములే గాక ఎస్. జి.ఇం గువ, ఊదుబత్తీలు, మలబారు అప్పడములు, మలబారు తుండు పంచెలు? మద్రాస్ ఆర్యభవన్ సేమియా, నర్జర్ గుడ్ పండ్లపొడి, టాయిలెట్ సబ్బులు చౌకధరలకు లభించును.

కృష్ణభవన్ — ఆబిద్‌రోడ్, హైద్రాబాదు.

మదాౖసుహోటల్. పిద్దంబర్ బజారు కాచీగూడెం హైద్రాబాదు.

ప్రొ॥ హైటర్.

ఏ. ఎస్. మహాదేవ అయ్యర్.

ప్రజాబంధు

జాతీయ సచిత్ర వార పత్రిక

(ప్రతి ఆదివారము వెలువడును)

సంవత్సరముచందా రు. ౩—౦—౦

ఆరునెలలకు ,, ,, ౧—౮—౦

౩౯, అండర్సన్ వీధి

మద్రాస్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దేశీయపరిశ్రమలను ప్రోత్సహించండి.

భారతదేశములో వేనవేలు కర్మాగారములు ఉద్భవిం
చి విదేశ పెట్టుబడిదారులచే అంత్యమొందింపబడినవి.
కాని భారతీయ గౌరవపతాకమును

గోలకొండ



సిగరేటు

నేల వ్రాలనివ్వలేదు.

నిర్మాణకులు: —

హైద్రాబాద్ దక్కన్ సిగరేటు ఫ్యాక్టరీ

హైదరాబాదు. దక్కన్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతాపరెడ్డిగారిచే

రచింపబడిన మరికొన్ని గ్రంథములు.

సంఘోద్ధరణము	౦-౬-౦
ఉచ్ఛృంఖల విషాదము	౦-౧౨-౦
కృష్ణార్జునసంవాదము వాదెండ్లగోప ప్రధాని పత్రీతము.	౦-౬-౦

గోలకొండపత్రిక కార్యాలయము

హైదరాబాదు.

మోక్షసాధనమునకు భక్తిరసగ్రంథపఠన

భక్తిరామమహిమ	0-7-0	భగవద్గీతామూలం	0-2-6
జీవితలక్ష్యము	0-3-6	do తాత్పర్యము	0-7-0
భగవత్ స్తుతి.	0-3-6	do Calico	0-9-6
గీతార్థసారము	0-0-8	do శ్రీ శ్యామానంద ఆంధ్రస్వాములవారి వ్యాఖ్యానం	3-8-0

హిందూమతోద్ధారకుల జీవితములు.

శ్రీవివేకానందస్వామి	0-1-2
శ్రీకృష్ణచైతన్య	0-1-2
శ్రీరామకృష్ణపరమహంస	0-1-2
శ్రీకుసుమహర నాథఠాకూరు	0-1-2
శ్రీరామతీర్థస్వామి	0-1-2
శ్రీశివానందస్వామి	0-0-8

వేంకట్రామా అండ్ కో

పబ్లిషర్సు, బుక్ సెల్లర్సు

3993, మార్కెట్ వీధి; సికింద్రాబాదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోలకొండపత్రిక.

ప్రప్రథమజాతీయ ద్వైవారపత్రిక.

(ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును)

వార్షికమూల్యము		ప్రకటన రేట్లు		
సంవత్సరమునకు	౬-౦-౦	౧నుండి ౫౦ అంగుళములవరకు అంగుళం౧కి		౧-౦-౦
ఆరునెలలకు	3-౦-౦			
విడిపత్రిక	౦-౧-౦	౫౧ ,, ౧౨౦	,,	౦-౧౨-౦
		౧౨౧ ,, 300	,,	౦-౯-౦
(ఆరునెలలకు తక్కువగా అంగీకరించబడదు.)		30౧ ,, ౫00	,,	౦-౬-౦
		౫0౧ ,, అంతకుపైగా		౦-౪-౦

(ఈ అంగుళములు ప్రత్యేకించుకొని సం॥ ర కాలములో ముగించుకొనవలెను.)

లభించు గ్రంథములు.

కథాకల్లోలిని	౦-౬-౦	క్వౌలునామాలు ౧౦౦కి రూ. ౨
సుధాలహరి	౦-౧-౬	
కృష్ణాలహరి	౦-౧ ౬	
హాలీకల్దారుజంత్రి	౦-౨-౦	
రెడ్డికులనిర్ణయచంద్రిక	౧-౦-౬	కుబూలియతులు ౧౦౦కి రూ. ౨
భగవద్గీత	౦-౬-౦	
బతుకమ్మపాట(హరిశ్చంద్ర)	౦-౧-౬	ప్రాంసరీనోట్లు ౧౦౦కి రూ. ౨
గోలకొండ సంవత్సరాదిసంచిక ధాత, ఈశ్వర	౧-౦-౦	

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రతాపరెడ్డిగారిచే

రచింపబడిన మరికొన్ని గ్రంథములు.

సంఘోద్ధరణము	౦-౬-౦
ఉచ్ఛ్ఫల విషాదము	౦-౧౨-౦
కృష్ణార్జునసంవాదము వాదెండ్లగోప ప్రధాని పత్రీతము.	౦-౬-౦

గోలకొండపత్రిక కార్యాలయము

హైదరాబాదు.

మోక్షసాధనమునకు భక్తిరసగ్రంథపఠన

భక్తినామమహిమ	0-7-0	భగవద్గీతామూలం	0-2-6
జీవితలక్ష్యము	0-3-6	do తాత్పర్యము	0-7-0
భగవత్ స్తుతి.	0·3 6	do Calico	0-9-6
గీతార్థసారము	0-0 8	do శ్రీ శ్యామానంద ఆంధ్రస్వాములవారి వ్యాఖ్యానం	3-8-0

హిందూమతోద్ధారకుల జీవితములు.

శ్రీవివేకానందస్వామి	0-1 2
శ్రీకృష్ణచైతన్య	0-1-2
శ్రీరామకృష్ణపరమహంస	0-1-2
శ్రీకుసుమహరనాథఠాకూరు	0-1-2
శ్రీరామతీర్థస్వామి	0-1-2
శ్రీశివానందస్వామి	0-0-8

వేంకట్రామా అండ్ కో

పబ్లిషర్సు, బుక్ సెల్లర్సు

3993, మార్కెట్ వీధి; సికింద్రాబాదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోలకొండ పత్రిక.

ప్రప్రథమజాతీయ ద్వైవారపత్రిక.

(ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును)

వార్షికమూల్యము		ప్రకటన రేట్లు		
సంవత్సరమునకు	౬-౦-౦	౧ నుండి ౫౦ అంగుళములవరకు అంగుళంౕకి		౧-౦-౦
ఆరునెలలకు	౩-౦-౦			
విడిపత్రిక	౦-౧-౦	౫౧ ,, ౧౨౦	,,	౦-౧౨-౦
		౧౨౧ ,, ౩౦౦	,,	౦-౮-౦
(ఆరునెలలకు తక్కువగా		౩౦౧ ,, ౫౦౦	,,	౦-౬-౦
అంగీకరించబడదు.)		౫౦౧ ,, అంతకుపైగా		౦-౪-౦

(ఈ అంగుళములు ప్రత్యేకించుకొని సం॥ ర కాలములో ముగించుకొనవలెను.)

లభించు గ్రంథములు.

కథాకల్లోలిని	౦-౬-౦	కౌలునామాలు ౧౦౦కి రూ. ౨
సుధాలహరి	౦-౧-౬	
కృష్ణాలహరి	౦-౧-౬	
హాలీకల్దారుజంత్రి	౦-౨-౦	
రెడ్డికులనిర్ణయచంద్రిక	౧-౦-౬	కుబూలియతులు ౧౦౦కి రూ. ౨
భగవద్గీత	౦-౬-౦	
బతుకమ్మపాట(హరిశ్చంద్ర)	౦-౧-౬	ప్రాంసరీనోట్లు ౧౦౦కి రూ. ౨
గోలకొండ సంవత్సరాదిసంచిక ధాత, ఈశ్వర	౧-౦-౦	

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

'ఆంధ్రవాణి'

జాతీయ అర్ధవార పత్రిక

ప్రపంచ ముఖ్యవార్తలేగాక, రాచకీయ, ఆర్థిక, సారస్వతాది సమస్యలపై ప్రవీణుల వ్యాసములును, నిష్పాక్షిక విమర్శలును, ఉత్తమ శ్రేణికి జెందిన కథానికాది సారస్వతము ను ఆంధ్రవాణికి, అమూల్యాలం కారణములు.

సుమారు ౮౦ లక్షల ఆంధ్రులకు ఉనికిపట్టయిన నిజాం రాష్ట్రమునకు అవసరమైన స్థాన మొసగుట "ఆంధ్రవాణి" ప్రత్యేక లక్షణము. ఆంధ్ర హృదయమును ప్రస్ఫుటముగా ప్రతిబింబింప జేయుట "ఆంధ్రవాణి" ప్రధానాశయము.

ఆంధ్రుడు వసించు ప్రతి ప్రదేశమున విరివియైన వ్యాప్తికి వలయు నేర్పాట్లు చేయబడుటచే "ఆంధ్రవాణి" ప్రకటన కర్తలకు తగిన ప్రతిఫలము నిచ్చును "ఆంధ్రవాణి" నిఆదరించి, పోషించు భారము ఆంధ్ర మహాజనుల దేయని మనవి.

చందా:- సంవత్సరమునకు రూ. ౬—౦—౦

ప్రకటన రేట్లు మొదలగు వివరములకు:

"ఆంధ్రవాణి"

కార్యాలయము;

బెజవాడ.

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 5464

బ్రాంచి ఆఫీసు: ముకర్రంజాహి రోడ్డు,
హైదరాబాదు-దక్షిణ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

" దేశభాషలందు తెలుగు లెస్స "

దేశోద్ధారక గ్రంథమాల

ఈ గ్రంథమాల కీర్తిశేషులయిన విశ్వదాత, దేశోద్ధారక కళాప్రపూర్ణ కాశీనాధుని నాగేశ్వరరావుగారిస్మారక, చిహ్నముగా స్థాపితమైనది.

ఆంధ్రముతప్ప వేరుభాషలెరుగని ఆంధ్రసోదరులలో ప్రపంచ జ్ఞానము కలిగించుటకును, పరభాషా వ్యామోహము వలనగాని, విధిలేకగాని మాతృభాషాభిమానము లేని ఆంధ్ర సోదరులకు మాతృభాషలో అవసర గ్రంథములను అందుబాటులోనుంచి, మాతృభాషాభిమానము కలిగించుటకును సర్వవిధముల, శక్తివంచనలేకుండ కృషిచేయుటయే ఈ గ్రంథమాల ఆశయము.

ఈ గ్రంథమాలద్వారా ప్రాచీన, ఆధునిక వాఙ్మయ, రాజకీయ, వైజ్ఞానిక, సాంఘిక విషయములకు సంబంధించిన గ్రంథములు ౪౦౦ పుటలకు తక్కువకాకుండ (సంవత్సరమొత్తమున) ప్రకటింపబడును. అప్పుడప్పుడు అనుబంధగ్రంథావళియు ప్రకటితములగుచుండును.

మా గ్రంథమాలలో ప్రకటితములగు గ్రంథములను కొనుటను లిఖతపూర్వకముగా నొప్పుకొనువారు గ్రంథమాల సభ్యులుగా పరిగణింపబడుదురు. గ్రంథమాలసభ్యులు ప్రారంభమున నాలుగణాలు ప్రవేశరుసుము క్రింద చెల్లించవలయును.

అట్టి సభ్యులకు ప్రతిపుస్తకము నాల్గు అణాల చొప్పున ఇయ్యబడును. సంవత్సరమునకు ఈ విధమున ఒక రూపాయి కంటె నెక్కువ తగలదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈ గ్రంథములే సభ్యులు కానివారలకు ఎక్కువధరలకు విక్రయింపబడును. సభ్యులును, సభ్యులుకానివారలును తపాలావ్యయములను తామే భరించవలయును.

నిజాంరాష్ట్రి ఆంధ్రమహాసభ — అభివృద్ధిపక్షసభ్యులు ప్రవేశ రుసుము చెల్లించి గ్రంథమాల సభ్యులుగా చేరకున్నను, వారికి గ్రంథమాలసభ్యులకు చూపు సౌకర్యములు చూపబడును. కాని అభివృద్ధిపక్షసభ్యులు తపాలా వ్యయములు పంపినచో పుస్తకము వి. పి గా పంపబడును అభివృద్ధిపక్ష సభ్యులు తా మట్టిసభ్యులయినట్లు ధృవపరచుకోవలెను.

మా గ్రంథమాల సభ్యులు మేము పంపిన వి పి. ని తిరుగగొట్టినచో, వారు తమ సభ్యత్వమును కోలుపోయెదరు. ఒకవేళ తిరిగి సభ్యత్వమును గోరినయెడల ఇదివరకయిన తపాల నష్టమును చెల్లించవలసి యుండును.

ఈ గ్రంథమాలకు అనుబంధముగా హైదరాబాదు రాజ్యాంగమునకు సంబంధించిన చట్టములు, నియమావళులు, గష్తీలు మొదలగువానిలో ముఖ్యములయినవి, రైతుసోదరులకు సంబంధించినవి ఆంధ్రీకరించి ప్రకటింపబడును. ఈ అనుబంధ ప్రచురములను గ్రంథమాల సభ్యులు కొనవలయునను నిర్బంధము లేదు. కావలసిన వారికి పంపబడును. అందరకు ఒకేధరకు విక్రయింపబడును.

వట్టికోట ఆళ్వారుస్వామి,
ప్రకాశకుడు.

దేశోద్ధారక గ్రంథమాల

..౨-౫-౮౮, ఇమాంబాషివీధి, సికిందరాబాదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri